# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 112 | విశాఖపట్నం | 23-1-2026 శుక్రవారం | చీఫ్ ఎడిటర్ : శ్రీనివాస్ లెక్కల | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 112 | VISAKHAPATNAM | 23-1-2026 FRIDAY | CHIEF EDITOR: SRINIVAS LEKKALA | Pages:8 | Rate: Rs.5/-

Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్ PATHAKAM NEWS TELEGU DAILY తెలుగు దినపత్రిక

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9491286902


## రేవంత్‌రెడ్డిని కలిసిన లోకేశ్



**దావోస్:** స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా తెలుగు రాష్ట్రాల నేతల మధ్య స్నేహపూర్వక భేటీ జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల అభివృద్ధి, ప్రగతి ప్రణా ళికలపై ఇరువురు నేతలు ఫలవంతమైన చర్చలు జరిపారు. పరస్పర సహకారం తోనే తెలుగు రాష్ట్రాల సమగ్రాభివృద్ధి సాధ్యమని ఇద్దరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో భాగంగా మంత్రి నారా లోకేశ్... సీఎం రేవంత్ రెడ్డిని మంగళగిరి శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ప్రతిగా సీఎం రేవంత్ రెడ్డి కూడా లోకేశ్ ను సత్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో చేపడుతున్న విద్యా సంస్కరణలు, ఐటీ రంగంలో సాధిస్తున్న ప్రగతిని లోకేశ్ ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యంగా 'ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్' కోసం తీసుకుంటున్న చర్యలు, వాటి ద్వారా వస్తున్న సానుకూల ఫలితాల గురించి చర్చించారు.

దీనిపై స్పందించిన రేవంత్ రెడ్డి, తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి తెలిపారు. ముఖ్యంగా, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా టాటా సంస్థ సహకారంతో తెలంగాణలోని ఐటీఐలను ఆధునిక స్కిల్ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దామని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ క్యాంపస్‌లను సందర్శించి, అక్కడ అమలవుతున్న కార్యక్రమాలను పరిశీలించాలని లోకేశ్ ను ఆయన ఆహ్వానించారు.

అలాగే, కోట్లాది మంది భక్తులు దర్శించుకునే మేడారం సమ్మక్క-సారలమ్మ దేవస్థానాన్ని వందల కోట్ల రూపాయలతో ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం చూపని చొరవతో రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, తప్పకుండా వనదేవతలను దర్శించుకోవాలని లోకేష్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

పెట్టుబడుల సాధనలో తెలుగు రాష్ట్రాలు పరస్పరం పోటీపడుతూనే, అభివృద్ధి విషయంలో సహకరించుకోవాలని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ స్ఫూర్తితో ముందుకెళితే దేశానికే తెలుగు రాష్ట్రాలు ఆదర్శంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విజయసాయి రెడ్డి ఏం చెప్పారోనని జగన్ భయపడుతున్నారు

### ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**అమరావతి, పతాకం న్యూస్:** వైసీపీ అధినేత జగన్ పై ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శలు గుప్పించారు. లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ విచారణలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఈడీ విచారణలో ఏం చెప్పారోనన్న భయంతో జగన్ కలవరపడుతున్నారని అన్నారు. ఈ కేసులో ఈడీ ముందు విజయసాయి తన పేరును ఎక్కడ ప్రస్తావించారో అన్న ఆందోళనతోనే జగన్ ప్రజల దృష్టిని మళ్లించేందుకు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రశాంతత కోల్పోయిన జగన్ తన వ్యక్తిగత భయాన్ని ప్రజల బాధగా చిత్రీకరిస్తూ గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు. క్రెడిబిలిటీ లేని వ్యక్తి క్రెడిట్ చోరీ అంటూ మాట్లాడటం హాస్యాస్పదం అని ఎద్దేవా చేశారు.


## భూముల రీసర్వేపై చంద్రబాబు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారు: జగన్



**తాడేపల్లి, పతాకం న్యూస్:** భూముల రీసర్వేపై సీఎం చంద్రబాబు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. వైఎస్సార్సీపీ హయాంలో రీ సర్వే ప్రారంభించి 6800 గ్రామాల్లో పూర్తి చేయగా దాన్ని చంద్రబాబు తన ఖాతాలో వేసుకుంటున్నారని ఆక్షేపించారు. అత్యంత పారదర్శకంగా, మహాయజ్ఞంగా రీ సర్వే పూర్తి చేశామని, రైతులకు క్యూ ఆర్ కోడ్, జియో మ్యాపింగ్, యునిక్ నంబర్?తో పాస్ బుక్కులు ఇచ్చామని తెలిపారు. వైఎస్సార్సీపీ హయాంలో చేపట్టిన రీ సర్వేను నీతి ఆయోగ్ సైతం కొనియాడిందని, కేరళ, ఉత్తరఖండ్, మహారాష్ట్ర అధికారులు సైతం ప్రశంసలు కురిపించారని జగన్ అన్నారు. సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎస్.వి సింగ్ సైతం తాము చేసిన రీ సర్వేను మెచ్చుకున్నారని, చంద్రబాబు కుట్రలు చేసి రీ సర్వే యజ్ఞాన్ని భగ్నం చేశారని ఆరోపించారు. రీసర్వేలో ఏపీ ప్లాటినం గ్రేడ్ సాధించిందని 2023 డిసెంబర్‌లో పార్లమెంట్‌లో కేంద్రం (తరువాయి 2వ పేజీలో)

### లోయలో పడిన సైనిక వాహనం..

## 10 మంది సైనికులు మృతి



5లో

### శ్రీశైలం ప్రాజెక్టుకు రక్షణ చర్యలు..!



7లో

6లో



### బ్లాక్ హెడ్స్‌ను దూరం చేసుకోవాలంటే..

## కోటప్పకొండను సందర్శించిన పవన్



**కోటప్పకొండ, పతాకం న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండను సందర్శించారు. కోటప్పకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు విచ్చేసిన ఆయన త్రికోటేశ్వరస్వామి వారిని దర్శించుకుని, మధ్యాహ్న వేళ ప్రత్యేక పాదాభిషేక సేవలో పాల్గొన్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు, ఫల ప్రసాదం సమర్పించారు. పాదాభిషేకానంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. కొటప్పకొండ ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా మల్రాజు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు, దేవాదాయశాఖ ఆర్జేసి చంద్రశేఖర్ ఆజాద్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖరరావు అధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సంప్రదాయబద్ధంగా తలపాగా చుట్టగా, ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి ఉత్తరద్వారం నుండి ఆలయంలోకి ప్రవేశించారు. ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ (తరువాయి 2వ పేజీలో)

## జగన్‌పై గొట్టిపాటి ఫైర్



**అమరావతి, పతాకం న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. క్యారెక్టర్ లేని జగన్ క్రెడిట్ గురించి మాట్లాడుతున్నారన్నారు. ఆయనకు ఇవ్వాల్సిన క్రెడిట్ ఏమిటో ఈ సందర్భంగా ప్రస్తావించారు మంత్రి గొట్టిపాటి. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఏం చేశారని క్రెడిట్ ఇవ్వాలని ప్రశ్నించారు. 'రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడం సహా విద్యుత్ శాఖను సర్వనాశనం చేసినందుకు జగన్ రెడ్డికి కచ్చితంగా క్రెడిట్ ఇవ్వాల్సిందే' అని వ్యంగాస్త్రాలు సంధించారు రవికుమార్. రూ.30 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేసినందుకు జగన్‌కు క్రెడిట్ ఇవ్వాలని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచినందుకు.. పీపీఏలను రద్దు చేసినందుకు కచ్చితంగా మరో క్రెడిట్ ఇవ్వాలంటూ విమర్శలు గుప్పించారు. మళ్లీ ఏ మొహం పెట్టుకుని.. 'జగనే ఉండి ఉంటే...' అని మాట్లాడుతున్నావంటూ మాజీ సీఎంపై మండిపడ్డారు.జగన్ ఉండి ఉంటే ఆంధ్రప్రదేశ్ అప్పుల కుప్పగా మారేదని, విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం అయ్యేదని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు గొట్టిపాటి. రాష్ట్రాన్ని చోరీ చేసిన జగన్.. క్రెడిట్ చోరీ గురించి మాట్లాడితే జనం నవ్వుతున్నారంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.


పతాకం న్యూస్ APTEL/25/A2082 PATHAKAM NEWS TELEGU DAILY తెలుగు దినపత్రిక

ధర్మం కోసం పోరాటం చేస్తున్నా..

అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నా..

పతాకం న్యూస్‌కు సహకరించగలరు

సంవత్సరం చందా రూ. 2000

PATHAKAM NEWS

State Bank of India

A/c No: 44576280686

IFSC:SBIN00021297

DUVVADA BRANCH

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక


## సంపాదకీయం

# అయోమయంలో ఐరోపా!

ప్రపంచ పరిణామాలు సామాన్యుల ఊహకు అంద కుండా మారుతున్నాయి. అనేక దేశాలు, దేశాధినేతల బండా రాలు బయటపెడుతున్నాయి. ఏ రెండు పక్షాలనూ సంతు ష్టీకరించాలంటే జరిగేది కాదు. వెనెజులా మన మిత్రదేశమే, చౌకగా చమురు తెచ్చుకున్నాం, డోనాల్డ్ ట్రంప్ బెదిరిం చగానే మానేశాం, ఆ దేశాధ్యక్షుడు మదురో, సతీమణి కిడ్నాప్ తప్పని చెప్పలేకపోయాం. ఇరాన్ కూడా మనకు మిత్రదేశమే. అమెరికా బెదిరించగానే అక్కడి నుంచీ కొను గోలు నిలిపివేశాం. ఆ దేశం మీద దాడులు చేస్తాం, పాల కులను మార్చివేస్తామని అమెరికా బెదిరిస్తుంటే తగదని అన లేకపోయాం. ఇరాన్‌లో చిక్కుకున్న వారిని సురక్షితంగా రమ్మని సుభాషితం మాత్రమే చెప్పాం తప్ప రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో మాదిరిగా విమానాలు పంపి మన దేశీయులను వెనక్కి తీసుకురాలేదు. కొన్ని సమయాల్లో కొందరు ఎలా ప్రవర్తిస్తారో గుర్తు చేసేందుకే ఇవి. ఈ సందర్భంగా అమెరికా బెదిరింపులపై ఐరోపా స్పందన గురించి విశ్లేషించుకుందాం.ప్రస్తుతం ఐరోపా ఇరకాటంలో పడింది. మదురో కిడ్నాప్, వెనెజులా చమురు సంపదలన్నింటినీ స్వంతం చేసుకుంటా మన్నపుడు దానికి పట్టలేదు. ఇప్పుడు డెన్మార్క్‌లోని గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటామనగానే ఐరోపా సమా ఖ్యకు గొంతులో పచ్చివెలక్కాయపడినట్లయింది. 'ఆర్కిటిక్ ప్రాంతానికి బాసట' పేరుతో పరిమిత విన్యాసాలు జరిపేందుకు గ్రీన్‌లాండ్‌కు మద్దతుగా పన్నెండు దేశాలు మిలిటరీని పంపేందుకు నిర్ణయించాయి. కొన్ని దేశాల నుంచి చేరుకున్నారు కూడా. దీంతో ఆగ్రహించిన ట్రంప్ ధిక్కారమును సైతునా అంటూ ఐరోపా దేశాల వస్తువుల మీద ఫిబ్రవరి ఒకటి నుంచి అదనపు సుంకాలు విధిస్తానని ప్రకటించాడు. అయితే దీనికి ప్రతిగా తాము కూడా అమెరికా వస్తువులపై 108 బిలియన్ డాలర్ల మేర ప్రతి సుంకాలు విధించేందుకు ఆలోచిస్తున్నట్లు ఐరోపా సమాఖ్య ప్రకటించింది. గ్రీన్‌లాండ్ మా ఒక్కరి భద్రత కోసమే కాదు, ఐరోపా రక్షణకూ అవసరమే అని, తాము స్వాధీనం చేసుకోకపోతే రష్యా, చైనా ఆక్రమిస్తే మీకు అంగీకారమేనా అంటూ ట్రంప్ యంత్రాంగం ఎదురుదాడికి దిగింది. గత ఎనిమిది దశాబ్దాలుగా ఐరోపా రక్షణ బాధ్యత పేరుతో నాటో ఖర్చులో అధిక భాగం అమెరికా భరించింది. ఆ మేరకు పొదుపు మొత్తాలను పారిశ్రామిక, వాణిజ్య, సేవా రంగాలకు మళ్లించిన ఐరోపా అనేక విధాలుగా రెండు ప్రపంచ యుద్ధ నష్టాల నుంచి కోలుకున్నది. ఐరోపా నుంచి అమెరికా దిగుమతులు ఎక్కువగా చేసుకుంటున్నది. 2015-19తో పోలిస్తే 2020-24 నాటికి అమెరికా నుంచి ఐరోపా దేశాలు దిగుమతి చేసుకున్న ఆయుధాలు 28 నుంచి 52శాతానికి పెరిగాయి. అందువలన మాతో తెగేదాకా లాగితే ఆయుధ దిగుమతులు తగ్గిస్తామని ఐరోపా సంకేతాలు పంపుతున్నది. అంతే కాదు చైనాతో లావాదేవీలు పెంచుకోవాల్సి వస్తుందని కూడా చెబుతున్నది. అందుకే దాగుడుమూతలాడుతున్నాయి. చైనా ప్రమాదాన్ని చూపి భారత్‌ను తన బుట్టలో వేసుకొనేందుకు ప్రయత్నిస్తున్న అమెరికా, అదే ఎత్తుగడతో రష్యాను చూపి ఐరోపాను తన అదుపులో ఉంచుకోవాలని చూస్తున్నది. అందుకే అప్పుడప్పుడు మిత్రవైరుధ్యాలు తలెత్తినప్పటికీ వాటిని శత్రువుల స్థాయికి తీసుకువెళ్లకుండా రాజీపడుతున్నాయి. ఇది ఎల్లకాలమూ సాధ్యమౌతుందా? బలహీనమైన అంశాల పట్ల కఠినంగా, బలమైన వాటి పట్ల జాగ్రత్తగా వ్యవహరిస్తున్నది ఐరోపా. దాన్లో భాగమే అమెరికా వస్తువులపై పన్ను వేస్తామని హెచ్చరించటంగా చెప్పవచ్చు. అట్లాంటిక్? దేశాల మధ్య ఇదొక తీవ్రమైన సంక్షోభానికి గుర్తు అని తాజా పరిణామాల గురించి ఫైనాన్షియల్? టైమ్స్? పత్రిక వ్యాఖ్యానించింది. అంత తేలికగా అమెరికా వత్తిడికి ఐరోపా లొంగే అవకాశాలు లేవని కొందరు చెబు తున్నారు. ట్రంప్‌ను సంతుష్టీకరించేందుకు ఇప్పటి వరకు ఐరోపా చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనట్లుగా చెబుతున్నారు. గ్రీన్‌లాండ్ కావాల్సిందేనని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ మరోసారి చెప్పాడు. ఆ ప్రాంతం అమెరికాలో అంత ర్భాగం గాకపోతే రక్షణ అసాధ్యమన్నాడు. తమ చర్య అందరికీ మంచిదని, యూరోపియన్స్? దీన్ని అర్థం చేసుకుంటారని భావిస్తున్నా అని మాత్రమే బెసెంట్? చెప్పాడు. ట్రంప్? ఈ విషయంలో వెనక్కు తగ్గకపోతే అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందానికి ఐరోపా పార్లమెంటు ఆమోద ముద్రవేసే అవకాశం లేదని వార్తలు వచ్చాయి. ఒకవైపు అమెరికాను అడ్డుకోవాలంటున్న ఐరోపా దేశాల మధ్య పూర్తి ఏకాభిప్రాయం లేదు. గ్రీన్?లాండ్? ప్రాంతంలో మిలిటరీ విన్యాసాలకు దూరంగా ఉండాలని జర్మనీ నిర్ణయించింది. జర్మనీ మిలిటరీ బృందం రెండోరోజే వెనక్కి వెళ్లింది. ఈ విన్యాసంలో పాల్గొన్న దేశాల మీద ప్రత్యేకించి పన్నులు విధించాలని ట్రంప్? నిర్ణయించినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఫిబ్రవరి ఒకటి నుంచి అన్నమాట ప్రకారం పన్నులు వేస్తారా లేక బేరసారాల కోసం వాయిదా వేస్తారా అన్నది చూడాల్సి ఉంది. ఐరోపా ప్రతిపన్ను హెచ్చరిక కూడా ఎత్తుగడలో భాగమే అంటున్నారు. అమెరికాతో తెగతెంపులు చేసుకుంటే ఎనిమిది దశాబ్దాలుగా అనుసరించిన విధానాలన్నింటినీ మార్చుకోవాల్సి ఉంటుంది.

### చిన్నకేదారి గ్రామస్థులను

# వణికిస్తున్న కిడ్నీ వ్యాధి



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం చిన్నకేదారి గ్రామస్థులను కిడ్నీవ్యాధి వణికిస్తోంది. ఈ గ్రామంలో 48 గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. పోడు వ్యవసాయం చేస్తూ గిరిజనులు జీవనం సాగిస్తున్నారు. గతేడాది నుంచి గ్రామంలో కిడ్నీవ్యాధి ప్రబలుతుండడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఐదు మంది కిడ్నీవ్యాధితో బాధపడుతున్నారు. వీరంతా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ.. మాత్రలు వాడుతున్నారు. డయాలసిస్ చేయించుకుంటే చనిపోతామనే అపోహతో కొంతమంది ప్రభుత్వ ఆస్పత్రిలో ఆ సేవలు పొందేందుకు వెనుకంజ వేస్తున్నారు. మాత్రలతోనే నెట్టుకొస్తున్నారు. కిడ్నీవ్యాధి తీవ్రత పెరిగినప్పుడు రక్తపరీక్షలు చేయించుకున్నా.. ఫలితం లేకపోతోంది.చిన్నకేదారిలో కిడ్నీవ్యాధి వ్యాప్తి కారణాలేమిటో తెలియక గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. గ్రామస్థులు గతంలో బావుల్లో నీటిని తాగేవారు. ప్రస్తుతం బోరు నీటిని వినియోగిస్తున్నారు. రక్షితనీటి పథకం ద్వారా కుళాయినీటిని తాగుతున్నారు. కాగా టెక్కలి మండలం పాలసింగిలో కూడా కిడ్నీ బాధితులు అధికంగా ఉండడంతో ఇటీవల వైద్యులు పరీక్షలు చేశారు. కొంతమంది ఆర్?ఎంపీలు నొప్పి నివారణ మాత్రలు అధికంగా ఇవ్వడం వల్ల కిడ్నీవ్యాధి ప్రబలుతున్నట్టు వెల్లడించారు. ఈ నేపథ్యంలో అధికారులు స్పందించి తమ గ్రామంలో కూడా కిడ్నీవ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలని చిన్నకేదారి గిరిజనులు కోరుతున్నారు. గిరిజన గ్రామాల్లో చాపకింద నీరులా కిడ్నీ వ్యాధి వ్యాపిస్తోంది. గత ఏడేళ్లలో టెక్కలి మండలంలోనే 104 మంది కిడ్నీ బాధితులు మృతి చెందినట్టు గణాంకాలు చెబుతున్నాయి. పాలసింగి, కిట్టాలపాడు, సన్యాసినీలాపురం, సోమనాథపురం, పిట్టలసరియా, టెక్కలి, తోలుపురపల్లి, తిర్లంగి, భూరంగాం, శాసనాం, సరియాపల్లి తదితర గ్రామాల్లో కిడ్నీవ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంది. ప్రస్తుతం మండలంలో 27 మంది బాధితులు డయాలసిస్ చేయించుకుంటున్నారు.

# 27న బ్యాంక్ ఉద్యోగుల సమ్మె




**పతాకం న్యూస్:** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కారించాలని దేశంలోని ఎనిమిది లక్షల మంది బ్యాంక్ ఉద్యోగులు మరోమారు ఆందోళన బాట పడుతోన్నారు. ప్రధానంగా ఐదు రోజుల పని దినాలు సహా ఇతర డిమాండ్లతో బ్యాంక్ ఉద్యోగులు, అధికారులకు చెందిన 9 యూనియన్లతో కూడిన యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్‌బియు) జనవరి 27న సమ్మెకు పిలుపునిచ్చాయి. ఇందులో ప్రభుత్వ, ప్రయివేటు, విదేశీ, రీజినల్ రూరల్ బ్యాంక్స్, కోఆపరేటివ్ బ్యాంక్ ఉద్యోగులు భాగస్వామ్యం కానున్నారని యుఎఫ్‌యుబి ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ సమ్మెలో ఎఐబిఇఎ, ఎఐబిఒసి, ఎన్‌సిబిఇ, ఎఐబిఒఎ, బెఫీ, ఐఎన్‌బిఇఎఫ్, ఐఎన్‌బిఒసి, ఎన్‌ఒబిడబ్ల్యు, ఎన్‌ఒబిఒ సంఘాలు భాగస్వామ్యం అవుతోన్నాయి. బ్యాంకింగ్ పరిశ్రమలో వారానికి 5 రోజుల పని దినాల అమలుకు ప్రభుత్వం ఆమోదం తెలపాలి. ప్రస్తుతం అమల్లో ఉన్న 2వ, 4వ శనివారాల సెలవులతో పాటు, మిగిలిన శనివారాలను కూడా సెలవు దినాలుగా ప్రకటించాలి. 7 డిసెంబర్ 2023న ఇండియన్ బ్యాంకర్స్ అసోసియేషన్ (ఐబిఎ), యుఎఫ్‌బియు మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం, 8 మార్చి 2024 నాటి సెటిల్మెంట్? లేదా జాయింట్? నోట్? ఆధారంగా ఐబిఎ చేసిన సిఫార్సులను వెంటనే అమలు చేయాలి. బ్యాంకింగ్ రంగంలో వారానికి 5 పని దినాల కోసం యుఎఫ్‌బియు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోంది. 2015లో జరిగిన 10వ ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం.. నెలకు రెండు శనివారాలు సెలవులుగా ప్రకటించారు. మిగిలిన శనివారాలను కూడా త్వరలోనే సెలవులుగా ప్రకటిస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. కానీ ఆ అంశం ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. సెలవుల విషయంలో బ్యాంక్ ఉద్యోగులు, అధికారులు మాత్రమే ఈ విషయంలో వివక్షకు గురవుతున్నారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


## ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌కు అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి




**అరకులోయ, పతాకం న్యూస్:** మై భారత్ ఆధ్వర్యంలో తమిళనాడులో జరగనున్న ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌కు మండల కేంద్రంలోని అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన తృతీయ సంవత్సరం బి.ఏ. విద్యార్థి వి. దినేష్ కుమార్ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం జనవరి 27 నుంచి 31 వరకు తమిళనాడులో నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. భరత్ కుమార్ నాయక్ తెలియజేశారు. ఇటువంటి ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌ల ద్వారా విద్యార్థులకు వివిధ రాష్ట్రాల సాంప్రదాయాలు, సంస్కృతులపై లోతైన అవగాహన కలుగుతుందని ప్రిన్సిపాల్ వివరించారు. ఇది యువతలో జాతీయ సమైక్యతను పెంపొందించడంతో పాటు సాంస్కృతిక మార్పిడికి అవకాశం కల్పిస్తుందని ఆయన అన్నారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు పి. నాగబాబు, వై. విజయలక్ష్మి, ఎం. అనిత కుమారి మాట్లాడుతూ... ఈ ప్రోగ్రామ్‌లో పాల్గొనడం విద్యార్థి వి. దినేష్ కుమార్‌కు గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఇటువంటి సదవకాశాలను కల్పించిన మై భారత్ విశాఖపట్నం డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

### పేదల పొట్టకొడుతున్న

# మోడీ ప్రభుత్వం: రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల పొట్టకొట్టేలా వ్యవహరిస్తోందని, గతంలో రైతులపై ప్రయోగించిన అస్త్రాలనే ఇప్పుడు నిరుపేద కార్మికులపై ప్రయోగిస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన 'జాతీయ ఉపాధి హామీ కార్మికుల సదస్సు'లో పాల్గొన్న రాహుల్, మోడీ సర్కార్ తీరును ఎండగట్టారు. గతంలో నల్ల వ్యవసాయ చట్టాలను తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టినట్లే, ఇప్పుడు కొత్త చట్టంతో కూలీలను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పోరాడినట్లు కార్మికులు ఉద్యమించాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. "కొన్నేళ్ల క్రితం మోడీ ప్రభుత్వం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తెచ్చింది. అప్పుడు దేశంలోని రైతులంతా ఏకమయ్యారు. ప్రభుత్వంపై ఉమ్మడిగా ఒత్తిడి తెచ్చారు. దీంతో కేంద్రం దిగిరాక తప్పలేదు. ఆ చట్టాలను వెనక్కి తీసుకుంది. ఇప్పుడు మీ వంతు వచ్చింది. కార్మికులంతా ఏకమైతేనే ప్రభుత్వం దిగి వస్తుంది. కొత్తగా తెచ్చిన వీబీ-జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేసేదాకా పోరాడాలి" అని రాహుల్ పిలుపునిచ్చారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని రాహుల్ విమర్శించారు. "మోదీ కోరుకుంటున్న 'భారతదేశ మోడల్' చాలా ప్రమాదకరమైనది. దేశంలోని ఆస్తులన్నీ కొద్దిమంది చేతుల్లోనే ఉండాలి. పేద ప్రజలంతా అదానీ, అంబానీలపై ఆధారపడి బతకాలి. ఇదే బీజేపీ విధానం. ఒక రాజు మాత్రమే అన్ని నిర్ణయాలు తీసుకునేలా వ్యవస్థను మారుస్తున్నారు. పేదలకు హక్కులు ఉండకూడదన్నదే వారి ఉద్దేశం" అని రాహుల్ దుయ్యబట్టారు. ఉపాధి హామీ పథకం కాన్సెప్ట్‌ను చంపేస్తున్నారని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. "యూపీఏ హయాంలో మేం తెచ్చిన ఉపాధి హామీ చట్టం పేదలకు హక్కు కల్పించింది. ఎవరికైతే పని అవసరమో వారికి కచ్చితంగా పని దొరకాలి. ఈ పథకం అమలు బాధ్యత పంచాయతీ రాజ్ వ్యవస్థ చేతిలో ఉండేది. కానీ ఇప్పుడు మోదీ ప్రభుత్వం ఆ కాన్సెప్ట్‌ను చంపేస్తోంది. కొత్త చట్టం ప్రకారం, పని ఎవరికి ఇవ్వాలి నిధులు ఎవరికి ఇవ్వాలి అనేది కేంద్రమే నిర్ణయిస్తుంది. బీజేపీ పాలిత రాష్ట్రాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. కార్మికులకు దక్కాల్సిన డబ్బును కాంట్రాక్టర్లకు, అధికారులకు మళ్లిస్తారు" అని రాహుల్ ఆరోపించారు.

(మొదటిపేజీ తరువాయి)

# భూముల రీసర్వేపై చంద్రబాబు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారు: జగన్

సమాధానం ఇచ్చిందన్న జగన్ 2025 ఫిబ్రవరి 19న కేంద్రం రూ.400 కోట్లు ఇస్తే తానే తెచ్చానని చంద్రబాబు క్రెడిట్ చోరీ చేశారని ఆరోపించారు. ఎన్నికల ముందు రీ సర్వేపై తప్పుడు ప్రకటనలు, ఫోన్లు చేసి ప్రజలను తప్పు దోవపట్టించారని అధికారంలోకి వచ్చాక రీ సర్వేపై చంద్రబాబు పూర్తిగా యూటర్న్ ఎందుకు తీసుకున్నారో చెప్పాలని ప్రశ్నించారు. "భూముల రీసర్వేపై సీఎం చంద్రబాబు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారు. ఎన్నికల ముందు భూముల రీ సర్వేపై ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చాక యూటర్న్ ఎందుకు తీసుకున్నారో చెప్పాలి. మా ప్రభుత్వ హయాంలో రైతులకు క్యూ ఆర్ కోడ్, జియో మ్యాపింగ్, యునిక్ నంబర్?తో పాస్ బుక్కులు ఇచ్చాము. మేము చేసిన రీ సర్వేను నీతి ఆయోగ్ సైతం కొనియాడింది. ఇంక కేరళ, ఉత్తరఖండ్, మహారాష్ట్ర అధికారులు సైతం ప్రశంసలు కురిపించారు." అని జగన్ తెలియజేశారు. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు నో వర్క్ నో పే, రీకాల్ చేయాలన్న స్పీకర్ అయ్యన్న వ్యాఖ్యలు విలేకరులు ప్రస్తావించారు. వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా వేతనాలు తీసుకుంటున్న అంశాన్ని గుర్తు చేశారు. దీనిపై జగన్ డొంక తిరుగుడు సమాధానం ఇచ్చారు. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంతోనే సభకు వెళ్లడం లేదన్న జగన్ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు వేతనాలు తీసుకుంటోన్న అంశాన్ని ప్రస్తావించలేదు. తమకు ప్రతిపక్షానికి అర్హత ఉందని చెప్పుకొచ్చిన జగన్ తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా స్పీకర్?ను ఎవరు ఆపుతున్నారని ఎదురు ప్రశ్నించారు. ఎమ్మెల్యేలకు నో వర్క్ నో పే, సహా రీకాల్ చేసే విధానంపై సూటిగా సమాధానం ఇవ్వాలని విలేకరులు మరో సారి జగన్‌ను ప్రశ్నించగా సమాధానం ఇచ్చేందుకు జగన్ తడబడ్డారు. పార్టీ అధ్యక్షుడుగా ఉన్న జగన్ విలేకరుల ప్రశ్నకు స్పష్టమైన సమాధానం చెప్పకుండానే సమాధానం దాటవేసి వెళ్లిపోయారు.

# కోటప్పకొండను సందర్శించిన పవన్

అరవింద బాబు, పోలీస్ హౌసింగ్‌కార్పోరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, మాజీ ఎమ్మెల్యేలు కిలారు రోశయ్య, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంటేశ్వరరావు, నియోజకవర్గ ఇంచార్జ్ సయ్యద్ జిలానీ తదితరులు స్వామివారి పూజలో పాల్గొన్నారు. అంతకు ముందు కోటప్పకొండ పర్యటనకు వచ్చిన పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబుతో పాటు జిల్లా అధికారులు, అటవీశాఖ అధికారులు ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు ఘన స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుంచి కోటప్పకొండ ఆలయం వరకు ఆలయం నుంచి నూతన రహదారి ప్రారంభోత్సవం వరకు కూటమి పక్షాల కార్యకర్తలు రోడ్డుకి ఇరువైపులా నిలబడి పూలు, హారతులతో స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదం చేస్తూనే ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించారు.

**జనసైనికులకు పవన్ దిశానిర్దేశం**

జనసేనపై ఎలాంటి దుష్టశక్తుల దృష్టి పడకుండా కాపుకాస్తున్న జన సైనికులు, వీర మహిళలు, నాయకులు సర్వదా ప్రశంసనీయులని డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కొనియాడారు. గురువారం నాడు అమరావతిలో జనసేన పార్టీకి చెందిన కొందరు నాయకులతో పవన్ సమావేశం నిర్వహించారు. పార్టీ సంస్థాగత విషయాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు పవన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో వ్యక్తుల మధ్య జరుగుతున్న ఘర్షణలు, ఆర్థిక లావాదేవీలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత కుల విభేదాలను జనసేనకు ఆపాదించడానికి కిరాయి వక్తులు, మాధ్యమాలు కలిసి కుయుక్తులు పన్నుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వివాహేతర సంబంధాల రచ్చను కూడా పార్టీపై రుద్దాలని మార్గాలను అన్వేషిస్తున్నాయని పవన్ తెలిపారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇలాంటి ప్రచారాలను తీవ్రంగా ఖండించవలసి ఉందని పార్టీ నేతలకు సూచించారాయన. రాజ్యాంగ బద్ధంగా, ప్రజాసేవే పరమావధిగా జనసేన ప్రయాణం అప్రతిహతంగా కొనసాగుతుందన్నారు. ఈ ప్రయాణంలో తోడూ నీడగా ఉన్న జనసేన శ్రేణులకు జనసేనాని పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# షేక్ హుస్సేన్‌కు మూడు మెడల్స్‌ను బహుకరించిన సీపీ శంఖబ్రత బాగ్చి



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** డిసెంబర్ నెల నేర సమీక్ష టెంపుల్ ఆఫ్ లెర్నింగ్ సమావేశ మందిరం లో గురువారం నిర్వహించారు. సీపీ శంఖ బ్రత బాగ్చి గాజువాక ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ షేక్ హుస్సేన్ కు 2025 సంవత్సరానికి 1) ఉత్తమ దర్యాప్తు అధికారి అవార్డ్ , 2) బెస్ట్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ అవార్డ్ 3) గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ద్వితీయ ఉత్తమ పోలీస్ స్టేషన్ అవార్డ్ లను సిటీ అందరి పోలీస్ అధికారుల సమక్షం లో బహుకరించారు. 2025 సంవత్సరం లో మూసి వేసిన కంచర పాలెం, ఎం ఆర్ పేట లా అండ్ ఆర్డర్ పోలీస్‌స్టేషన్‌లకు సంబంధించిన రెండు మర్డర్ కేసులను విజయ వంతంగా ఛేదించడంలో ప్రతిభ చూపినందుకు గాను బెస్ట్ ఇన్వెస్టిగే టింగ్ ఆఫీసర్‌గా గోల్డ్ మెడల్ మరియు ట్రోఫీ బహుకరించారు. అదేవిధంగా గాజువాక లో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ బాగా చేస్తూ, వినూత్న పద్ధతుల్లో ట్రాఫిక్ సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తున్నందుకు ట్రాఫిక్ మేనేజ్మెంట్ లో గోల్డ్ మెడల్ మరియు ట్రోఫీ బహుకరించారు. విశాఖపట్నం సిటీ లో గాజువాక పోలీస్ స్టేషన్ ద్వితీయ ఉత్తమ పోలీస్ స్టేషన్ గా ఎంపిక కావడం తో సిల్వర్ మెడల్ & ట్రోఫీ బహుకరించారు. సిఐ షేక్ హుస్సేన్ అందరికంటే ఎక్కువగా మూడు మెడల్స్ సాధించారు.

## మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ చట్టం నుంచి తొలగించడం దుర్మార్గం: కాంగ్రెస్ నేతలు తీవ్ర నిరసన



**అరకులోయ, పతాకం న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం నుంచి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ అరకు వేలి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని, పెదలబుడు పంచాయతీ సి కోలనీ వద్ద మహాత్మా గాంధీ చిత్రపటాలు పట్టుకుని ఈ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంతకుమారి, అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతక బుల్లిబాబు ఆదేశాల మేరకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీ కాంగ్రెస్ పార్టీ పీసీసీ డెలిగేట్ మెంబర్ పాచిపెంట చిన్నస్వామి మాట్లాడుతూ బీజేపీ పార్టీ పార్లమెంట్ సమావేశాల్లో మహాత్మా గాంధీ పేరును జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం నుంచి తొలగించడం ప్రజాస్వామ్య విలువలకు, గాంధేయ సిద్ధాంతాలకు విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు. ఇది మహాత్మా గాంధీ ఆశయాలను రాజకీయంగా రెండోసారి హతమార్చే ప్రయత్నమని వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని, గిరిజన ప్రాంతాల్లోని కూటమి ప్రభుత్వ నాయకులు మౌనం విడిచి గిరిజనుల పక్షాన స్పష్టంగా మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు, ఓబీసీ అల్లూరి జిల్లా చైర్మన్ కన్నూరి ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్టం నాయక్, బలబద్దర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి భగత్ రామ్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు కొర్రమితుల, కిల్లో వాణి, గంజాయి జ్ఞానసుందరి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి టీ20 మ్యాచ్ టికెట్ల విక్రయం



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** భారత్, న్యూజిలాండ్ మధ్య నగరంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఈ నెల 28న జరగనున్న అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌కు సంబంధించిన టికెట్ల విక్రయాలు 23వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ప్రతినిధులు ప్రకటించారు. టికెట్ల అమ్మకాలు డిస్ట్రిక్ బై జొమాటో ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే జరుగుతాయని, ఆఫ్‌లైన్‌లో ఉండవని స్పష్టంచేశారు. సీట్లకు నంబరింగ్ విధానం ఉంటుందని, ప్రేక్షకులు తమకు కేటాయించిన సీట్లలో కూర్చోవాలన్నారు. అయితే టీ20 మ్యాచ్‌కు సంబంధించి టికెట్ల ధరలను ప్రకటించకుండా నిర్వాహకులు కొత్త సంస్కృతికి తెరతీశారు. గతంలో ఆన్‌లైన్? లేదా ఆఫ్‌లైన్‌లో చేపట్టే అమ్మకాలకు సంబంధించి టికెట్ల ధరలను ప్రకటించేవారు. అయితే ఈసారి టికెట్ల ధరలను వెల్లడించలేదు.

## 'అరకులోయ' ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా 'నేషనల్ ఓటర్స్ డే'




**అరకులోయ, పతాకం న్యూస్:** నేషనల్ ఓటర్స్ డే (జనవరి 25) సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. క్విజ్, డిబేట్ మరియు ఎలోక్యూషన్ (వక్తృత్వం) పోటీలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండిన యువతి యువకులందరూ ఓటర్లుగా నమోదు అయ్యేలా ప్రోత్సహించాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థినులకు తెలియజేయాలని సూచించారు. అలాగే, వారి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఓటు హక్కు విలువల గురించి పూర్తి అవగాహన కల్పించే విధంగా కార్యక్రమం నిర్వహించబడింది. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పట్టాసి శంకరరావు ఈ సందర్భంగా పాల్గొని మాట్లాడుతూ, శుక్రవారం (జనవరి 23 లేదా సంబంధిత రోజు) ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ కో-ఎడ్యుకేషన్ కళాశాల విద్యార్థులకు ఓటర్స్ డే సందర్భంగా క్విజ్, వక్తృత్వం, వ్యాసరచన పోటీలను నిర్వహిస్తామని తెలియజేశారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను రెవెన్యూ శాఖ ద్వారా అందజేస్తామని ప్రకటించారు.

## గంజాయి అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం

**నర్సీపట్నం రూరల్ పరిధిలో పాత నేరస్థుడిపై కఠిన నిర్బంధ చట్టం అమలు**



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు నర్సీపట్నం సబ్ డివిజన్, నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక పాత నేరస్థుడిపై అత్యంత కఠినమైన అక్రమ మత్తుపదార్థాల అక్రమ రవాణా నిరోధక చట్టం కింద చర్యలు తీసుకున్నారు. పదేపదే గంజాయి అక్రమ రవాణా నేరాలకు పాల్పడుతూ సమాజానికి హానికరంగా మారిన నిందితుడిని ఏడాది కాలం పాటు నిర్బంధించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు నిందితుడిని విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించారు. నర్సీపట్నం డిఎస్పీ పి.శ్రీనువాసరావు పర్యవేక్షణలో, నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సీపట్నం మండలం, గబ్బడ గ్రామానికి చెందిన మాకిరెడ్డి రాజశేఖర్ (31) ఇతడిపై నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్‌లో 18 కిలోల గంజాయి, కసింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో 50 కిలోల గంజాయి, పెందుర్తి మత్తుపదార్థాల నియంత్రణ శాఖ పరిధిలో 104 కిలోల గంజాయి అక్రమ రవాణా కేసులు నమోదయ్యాయని, మొత్తం మూడు గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నిందితుడిగా ఉన్నాడన్నారు. నిందితుడిని అరెస్టు చేసి, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అతడిని రిమాండ్ నిమిత్తం విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించామన్నారు. జిల్లాలో గంజాయి సాగు, రవాణా, విక్రయం, నిల్వ, మధ్యవర్తిత్వం వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆమె స్పష్టం చేశారు. పునరావృత నేరాలకు పాల్పడే వారిపై అక్రమ మత్తుపదార్థాల అక్రమ రవాణా నిరోధక చట్టం, ప్రజా భద్రతా చట్టం వంటి కఠిన చట్టాలు అమలు చేసి జైలుకు పంపడంతో పాటు అక్రమ ఆస్తులను జప్తు చేస్తామని ఈసందర్భంగా ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ రాజారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జంతు సంక్షేమంపై విద్యార్థి స్థాయి నుంచే అవగాహన అవసరం: డాక్టర్ నూకేశ్వరరావు




**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం నిండుకొండలో జాతీయ జంతు సంక్షేమ పక్షోత్సవాలులో భాగంగా రోలుగుంట పశు వైద్యాధికారి డాక్టర్ నూకేశ్వరరావ నిండుగొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జంతు సంక్షేమం గూర్చి అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు రవివర్మ, ఉపాధ్యాయులు జోగారావు,సోమేష్,శివాజీ,సత్య,ఈశ్వర్ మరియు విద్యార్థులు పశుసంవర్ధక సహాయకులు హారిక, గోపాలమిత్ర సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పశు వైద్యాధికారి మాట్లాడుతూ మనిషి తో పాటు అన్ని జీవరాశులకు ఈ భూమి పై నివసించే హక్కు, వనరులు వినియోగించుకునే హక్కు ఉన్నాయని తోటి జీవులు గా వాటి పై జాలి దయ కలిగి ఉండడం ఇప్పటినుండే అలవర్చుకోవాలని తెలియచేశారు. అనాదిగా వస్తున్న మానవుల మరియు పశు పక్ష్యాదుల పరస్పర ప్రయోజక జీవన విధానాలకు గుర్తు గా ప్రతీ సంవత్సరం జనవరి 23 న జాతీయ జీవ జంతు కళ్యాణ్ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కైండ్ నెస్ క్లబ్ ల ఏర్పాటు చేయడం, వ్యాసరచన,ప్రసంగాలు, గ్రూప్ డిస్కషన్ ఇతరత్రా అలవాట్లు ద్వారా విద్యార్థులులో దయాగుణం,ప్రేమ,సేవాభావం పెరిగి ప్రకృతి ప్రేమికులుగా, సహజ సంపద పరిరక్షకులుగా, పర్యావరణ హితులుగా మారే అవకాశం ఉంది అని తెలిపారు.

## నాలుగు పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ

**అగనంపూడి, పతాకం న్యూస్:** జివిఎంసి 85 వార్డు పెదమడక లో నున్న సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ మాజీ చైర్మన్ గశీధోలి నరసింగరావు వరలక్ష్మి దంపతుల ఆర్థిక సహాయంతో నాలుగు కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మంగళ పాలెం, కూర్మన్నపాలెం, దిబ్బపాలెం, కొండయ్యవలసల్లో నివసిస్తున్న రోజువారీ కూలీ కుటుంబ యజమానులు ఆకస్మిక మరణశీ వలన, అనారోగ్యం వలన, వార్ధక్యం వలన ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నాలుగు కుటుంబాలకు ఒకొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, పప్పులు, పంచదార, నూనె, చింతపండు మొదలగు నెల వారి నిత్యావసర సరుకులు మరియు నూతన వస్త్రాలు అందజేశారు. నిత్యవసర సరుకులు లేక ఇబ్బంది పడుతున్నారని మా ట్రస్ట్ దృష్టికి వచ్చిన తక్షణమే కొందరి ఇంటికి వెళ్లి నిత్యావసర సరుకులు అందజేస్తున్నామని ట్రస్ట్ ప్రతినిధులు అన్నారు.

## కొవ్వూరులో గౌరీపరమేశ్వరుల తీర్థ మహోత్సవాలు



**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కొవ్వూరు గ్రామంలో గౌరీపరమేశ్వరుల తీర్థ మహో త్సవాలు.. మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగను న్నాయి.వేషాలు, ఊరేగిం పులు,నృత్యాలు, నాటకం.భక్తి ఉల్లాసాలతో జనవరి 29 నుంచి 31 వరకు కడు రమ్యంగా జరగనున్నాయి. మాజీ సర్పంచ్ కోలిపల్లి ఈశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, వివేకానంద యూత్ కొవ్వూరు సంఘాలు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాయి. అమ్మవారి ప్రత్యేక పూజలు, వివిధ వేషాలు, బారీ ఊరేగింపు, డ్యాన్స్ ప్రోగ్రాములు, సాంఘిక నాటకం మూడు రోజులు గ్రామం భక్తి సాంస్కృతిక రంగులతో మెరిసిపోతుంది.29 జనవరి: ప్రత్యేక పూజలు, గౌరీ పరమేశ్వరుల ఊరేగింపుఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలతో ఉత్సవాలు ప్రారంభం. 8 గంటల నుంచి పగటి వేషాలు వేసుకుని భక్తులను అలరిస్తారు. రా.9 గంటలకు వైజాగ్ భాస్కర్ ఈవెంట్స్ 'డ్యాన్స్ బేబీ డ్యాన్స్'ప్రోగ్రామ్‌తో యువతను ఆకట్టుకుంటారు.30 జనవరి బారీ ఊరేగింపు, వేషాల మహోత్సవం ఉదయం 9 గంటల నుంచి నేలవేషాలు, పగటి వేషాలు వేయబడతాయి. రాత్రి 6 గంటల నుండి ఉత్సవమూర్తి ఊరేగింపు ప్రధాన ఆకర్షణ. వైజాగ్ వారి దాండియా డ్యాన్స్, తాడేపల్లి గూడెం శక్తి వేషాలు, వైజాగ్ ధూమ్ థాడక్, వడ్డాది వారి వెంకటేశ్వర స్వామి వేషాలు, కొంతలం వారి చిడతలు, కని విని ఎరిగినీ లైటింగ్ సెట్టింగ్?లు, బారీ మందుగుండి సామగ్రితో ఈ ఊరేగింపు కడురమ్యంగా సాగుతుంది. 7 గంటలకు నాని సౌండ్స్‌తో వైజాగ్ భాస్కర్ మరో 'డ్యాన్స్ బేబీ డ్యాన్స్'. 10 గంటలకు శ్రీ శ్రీ శ్రీ బాలగణపతి నాట్యమండలి 'బెబ్బులి' అనే సాంఘిక నాటకం ప్రదర్శించబడుతుంది.31 జనవరి ఉదయం 9 గంటల నుంచి డీజే సౌండ్స్‌తో భజన బృందాలు గౌరీపరమేశ్వరుల నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తాయి.ఈ ఉత్సవాలతో గ్రామ ప్రజలు ఆనందంగా ఉంటారని మాజీ సర్పంచ్ ఈశ్వరరావు తెలిపారు. అందరూ పాల్గొని అమ్మవారి కృప పొందాలని కోరారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేస్తే సహించేది లేదు : సిపిఎం



**అనంతగిరి, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం వేంగడ పంచాయతీ సుకుడుపుట్టు మెట్టువలస గ్రామాలలో మజ్జి రామన్న పర్యటన చేసారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ. దేశంలో బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పై కుట్ర చేస్తున్ననేపద్యం లో. దేశం మొత్తం ప్రజలకు ఉపాధి పన్నులు లేకుండా చెయ్యడమే బీజేపీ ప్రభుత్వం అన్నారు. కేద్రం 60% రాష్ట్రం 40శాతం నిభందలు పెట్టి ఉపాధి హామీ పథకం చట్టం నిరీవ్యం చేస్తున్నారని. కోరారు. గతంలో 90%శాతం కేద్రం ప్రభుత్వం ఇచ్చేదాన్ని. ఇప్పుడు 60శాతం ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం 40శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాలని నిభందలు పెట్టి ఉపాధి హామీ పథకం తీసేయాలని. ప్రభుత్వాలు పునుకునయని కోరారు. రాష్ట్రం 40శాతం పెట్టుబడి పెట్టాలి అంటే రాష్ట్రానికి భారం పడుతుంది కావున వి బి. రామ్ జి పేరు మర్చి ప్రజలకు మభ్యపెట్టాలని చూస్తూ ఉన్నారు. ఉపాధి హామీ చట్టానికి తొలగించే కుట్ర చేస్తున్నారు. వెంటనే వెనక్కి తీసుకోవాలని. రామన్న ప్రభుత్వానికి డిమాండ్ చేసారు.గతంలో ఉన్నటు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం చట్టం లాగానే కోన చాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో మజ్జి అప్పన్న. కోనేరు. పందన్న తదితరులు పాల్గొన్నారు.

## దైవజనులు సంతోష్ కుమార్ పార్థివ దేహానికి నివాళులు



**అనంతగిరి, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం లుంగపర్తి పంచాయతీ చీడివలస గ్రామానికి చెందిన దైవజనులు పుట్టబోయిన సంతోష్ కుమార్ బైక్ యాక్సిడెంట్ అయ్యి తుదిశ్వాస విడిచారు, ఈ మరణ వార్త తెలుసుకున్న ఆదివాసీ పరిరక్షణ సమితి అనంతగిరి మండల అధ్యక్షులు సోమేల స్వామి చీడివలస గ్రామం చేరుకుని పార్థివ దేహానికి నివాళులర్పించారు. దుఃఖంతో ఉన్న మృతుని సతీమణి, వారి తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండలం ఫెలోషిప్ సంఘ సభ్యులు మరియు సేవకులు, విశ్వాసులు, పరిచారకులు, పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు. వారితోపాటు రాజకీయ ప్రముఖులు కార్యకర్తలు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం ఇస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా దేవుని ప్రార్థిదాము అన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని దేవుని సేవకులు, దేవుని యొక్క దైవజనులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ రెండవ దశ పనులు ప్రారంభం



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో పల్లె పండుగ రెండవ దశ 60 లక్షల రూపాయలతో ఆరు సిమెంట్ రోడ్లతో పాటు డ్రైన్ల నిర్మాణపు పనులు ప్రారంభమయ్యాయి. కూటమి నాయకుల సమక్షంలో నర్సీపట్నం మండల జడ్పిటిసి సుకల రవణమ్మ, టిడిపి జిల్లా అధికారి ప్రతినిధి లాలం రంగస్వామి, నర్సీపట్నం మండల టిడిపి అధ్యక్షులు సుకల అప్పలనాయుడు పర్యవేక్షణలో సైడ్ డ్రైన్లతో పాటుగా సిమెంట్ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. జనసేన జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి మాట్లాడుతూ శాసనసభ అధిపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాలతో చెట్టుపల్లి గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి నాయకులు శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ పరిణామం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి గ్రామ ప్రజల తరఫున ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. మన కూటమి ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి సమపాలనలో జరుగుతుందని మరో 15 సంవత్సరాల పాటు కూటమి ప్రభుత్వాన్ని ప్రజల ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ ప్రెసిడెంట్ అప్పికొండ రాజు, ఉప సర్పంచ్ గజాల సూరిబాబు, వైస్ ఎంపీపీ రత్నం రమణ,రెల్లి సంఘం నాయకులు ఎర్రం శెట్టి పాపారావు, మోపాడ సత్య ప్రసాద్, మట్ట సతీష్,పచ్చికారి ఈశ్వరరావు, కరణం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ సమస్యలను పరిష్కరించాలి



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యలను పరిష్కరించడంలో మీరు చొరవ చూపాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు పార్లమెంట్ సభ్యులకు విన్నవించారు. పార్లమెంట్ సభ్యుల పర్యటనలో భాగంగా విశాఖ విచ్చేసిన సభ్యులను ఉదయం నగరంలో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ దేశంలోనే సముద్రతీర ప్రాంతంలో గల ఏకైక ఉక్కు పరిశ్రమ ఇది ఒకటే అని అన్నారు. దీనిని రక్షించుకొని దేశీయ ఉక్కు ఎగుమతులను మరింత ప్రోత్సహించడం ద్వారా దేశ సంపద మరింత అభివృద్ధి జరుగుతుందని వారు వివరించారు. నేడు కేంద్ర ప్రభుత్వం దీనిని రక్షించడం కోసం 11400 కోట్ల రూపాయలను, రాష్ట్ర ప్రభుత్వం 2600 కోట్ల రూపాయలను అందించినప్పటికీ సొంత గనులు లేకపోవడంతో దీని ఉత్పత్తి వ్యయం పెరిగిపోతోందని దీనివల్ల లాభాల స్థానంలో నష్టాలు వస్తున్నాయని వారు వివరించారు. దీనికి పరిష్కారం సొంత గనులు కేటాయించడం లేదా సెయిల్ లో విలీనం చేసి రా మెటీరియల్ కష్టాలను తగ్గించడం సాధ్యపడుతుందని వారు అన్నారు. నేటి స్టీల్ యాజమాన్యం అనాలోచిత నిర్ణయాలతో ఉత్పత్తి వ్యయం మరింత పెరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్టీల్ యాజమాన్యం కార్మికులపై కక్ష సాధింపు చర్యలను మరింత అధికం చేస్తుందని వారు అన్నారు. కార్మికులు 2012 జీతాలను, అధికారులు 2007 జీతాలను తీసుకుంటున్నప్పటికీ ఆ జీతాలలో కోతలు విధిస్తోందని అన్నారు. ఇదే కాకుండా కార్మికులకు హెచ?ర? నిలుపుదల చేశారని, ఉక్కు నగరంలో నివసిస్తున్న వారికి ఎక్కడా లేని విధంగా యూనిట్ కరెంటు చార్జీలను అత్యధికంగా పెంచివేశారని, చివరకు 24 గంటలు అందుబాటులో ఉంచవలసిన క్యాంటీన్ సౌకర్యాన్ని కూడా నిలుపుదల చేశారని వారు వివరించారు. ఇలా కార్మికులను మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తూ ఈ వైఖరిని ప్రశ్నిస్తే వారిపై నిర్బంధంతోపాటు శాఖ పరమైన చర్యలతో భయాందోళనలను సృష్టిస్తున్నారని వారు అన్నారు. కనుక ఈ విషయంలో మీరు దృష్టి సారించి ఈ అంశాలను పార్లమెంటులో ప్రస్తావించి స్టీల్ మంత్రిత్వ శాఖకు తగిన సూచనలు అందించాలని వారు అభ్యర్థించారు. ఎస్ రాధా మోహన్ సింగ్ చైర్ పర్సన్, కామ్రేడ్ వి సల్వరాజ్, జ్యోతి మణి, జగదీష్ షట్టర్, రాజీవ్ భరద్వాజ్, ముజిబుల్లా ఖాన్, బిష్ణు పండారాయ్ పార్లమెంటు సభ్యులను విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు డి ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, జె అయోధ్యరామ్, దాలినాయుడు, సురేష్ బాబు, జె రామకృష్ణ, ఎల్ వి రమణ కలిశారు.

## చెట్టుపల్లిలో అమ్మవారి పండుగకు తొలిరాట.. వైభవంగా నిర్వహణకు గ్రామ పెద్దల నిర్ణయం



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో ఉదయం పండుగ పనులకు సంబంధించిన తొలిరాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద గజాల సూరిబాబు మాట్లాడుతూ, గ్రామ ప్రజలంతా ఐక్యంగా, దూర ప్రాంతాల్లో ఉన్న బంధువులను కూడా ఆహ్వానించి పండుగను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో పండుగ ఏర్పాట్లు చేపడతామని, ఈరోజుతో పండుగ పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయని చెప్పారు. గ్రామ పెద్దలు వివరించిన ప్రకారం, ఈ పండుగ మూడు రోజుల పాటు జరగనుంది. ఫిబ్రవరి 7వ తేదీ (శనివారం) భక్తుల దర్శనార్థం అమ్మవారి ఉత్సవమూర్తులను రామాలయం ప్రాంగణంలో ఉంచనున్నారు. 8వ తేదీ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, మేళ తాళాలతో అమ్మవారి ఊరేగింపు నిర్వహించనున్నారు. 9వ తేదీ (సోమవారం) గ్రామంలో ఊరేగింపు అనంతరం నిమజ్జన కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ తొలిరాట కార్యక్రమంలో ఊడి చక్రవర్తి, గజాల సూరిబాబు, దండిన నానాజీ, అన్నం రమణ, మోపాడ సత్యప్రసాద్, కలిమి సత్తిబాబు, ఎర్రంశెట్టి పాపారావు, మట్ట సతీష్, కరణం సంతోష్, కరణం రాంబాబు, అగ్రహారపు రమణ, రాజన్న, మా ఊరి రాజారావు, బంటు శ్రీనివాసరావు, గజాల నానాజీ, వెలం కాయల బుజ్జి, గంగల సత్య తదితరులు పాల్గొన్నారు.

## రాజన సూర్యచంద్రపై చర్యలు తీసుకోవాలి



**నాతవరం, పతాకం న్యూస్:** నర్సీపట్నం జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ రాజన సూర్యచంద్ర వ్యవహార శైలిపై నాతవరం జనసేన నాయకులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇటీవల తరచూ వివాదాల్లో తలదూర్చుతూ వార్తల్లో నిలుస్తున్న రాజనసూర్యచంద్రపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు నాతవరం జనసేన నాయకులు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కొద్ది రోజుల క్రితం నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో మద్యం సేవించి పార్టీ ప్రతిష్టను భంగం కలిగించారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. తాజాగా ఒక మహిళను శారీరకంగా, మానసికంగా వేధించారంటూ సదరు మహిళ నాతవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ఈ ఘటనపై పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని, బాధిత మహిళకు జనసేన పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. తక్షణమే జిల్లా పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, అలాగే జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్పందించి రాజనసూర్యచంద్రపై చర్యలు తీసుకుని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బైన మురళి, వేగిశెట్టి శ్రీను, లంక సతీష్, బద్రి, అశోక్, చినరాజు, నాతవరం జనసేన మహిళా అధ్యక్షురాలు కొరుప్రోలు సత్యతో పాటు పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు: పల్లా



**గాజువాక, పతాకం న్యూస్:** కష్టాల్లో ఉన్న కార్యకర్తని ఆదుకోవడమే తెలుగుదేశం పార్టీ యొక్క లక్ష్యం అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గత ప్రభుత్వంలో జరిగిన ప్రజా వ్యతిరేక పోరాటంలో కీలక పాత్ర పోషించిన కార్యకర్తలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు సత్కరించి అభినందించారు. గాజువాక తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త, ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్తకి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటారని అన్నారు. ఎటువంటి లాభం కోసం కాకుండా ప్రజల కష్టాలనే తన కష్టాలుగా భావించే కార్యకర్తలకు ఈ గౌరవం దక్కుతుందని అన్నారు. పార్టీ కోసం స్వార్థాన్ని పక్కనపెట్టి పార్టీని ముందుండి నిలబెట్టే వాడే నిజమైన కార్యకర్త అని పల్లా శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు,లేళ్ళ కోటేశ్వరరావు, కాకి గోవింద రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి, రాష్ట్ర డైరెక్టర్ మొలిపింటి రాజు,వార్డు అధ్యక్షులు నల్లూరి సూర్యనారాయణ, కర్రి దసేంద్ర, బైపల్లి గాంధీ, నియోజకవర్గ నాయకులు తమిరె శివప్రసాదరావు,విల్లా రాంమోహన్, దొడ్డి సత్యారావు, అర్రివల్లి దీప్తి, పల్లా రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి కొళాయి నీరు: అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** వచ్చే ఎన్నికలు నాటికి ప్రతి ఇంటికి కొళాయి ద్వారా తాగునీరు అందిస్తామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నందిగాం, క్రిష్ణ రాయపురంలో పలు అభివృద్ధి పనులకు ప్రారం భోత్సవం, శంకుస్థాపన నిర్వహించారు. నందిగాం ఎస్సీ కాలనీలో రూ.12.5లక్షలు, శివాలయం వద్ద రూ.5లక్షలు, స్వామిపేటలో రూ.20లక్షలతో నిర్మిం చిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అలాగే రూ.1.37 కోట్లతో కణితివూరు నుంచి హరిదాసు పురం వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అచ్చెన్నా యుడు మాట్లాడుతూ.. టెక్కలి నియోజకవర్గం లోని 425 గ్రామాలకు హిరమండలం రిజర్వాయర్ నుంచి ప్రత్యేక పైపులైన్ల ద్వారా తాగునీరు అందిస్తామన్నారు. దీనికి సంబంధించి మొదటి విడతగా రూ.100కోట్లు మంజూరయ్యాయని, రెండో విడత లో విడుదలైన నిధులతో ఈ ప్రాజెక్ట్ పనులు శరవేగంగా చేపట్టడం జరుగుతుందన్నారు. 2029 నాటికి టెక్కలి నియోజకవర్గాన్ని మోడ ల్?గా తీర్చిదిద్దుతానన్నారు. పదిమందికి ఉప యోగపడే పనులు చేపట్టడమే మా లక్ష్యమని, ఇందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నా 18 నెలల్లో ఇచ్చిన హామీల ను ఒక్కొక్కటిగా నెరవేర్చామన్నారు. కొత్తగా అర్హులైన వృద్ధులకు, వితంతువులకు పెన్షన్లు అందించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసు కుంటుందని తెలిపారు. కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, పీఆర్ ఈఈ సూర్యప్రకాష్, ఈఈ సుధాకర్, ఏడీఏ జగన్మోహనరావు, టీడీపీ నాయకులు పి.అజయ్?కుమార్, పి.చంద్రశేఖర్, ఎం. బాలకృష్ణ, ఎస్.జానకిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ దానప్పతల్లి అమ్మవారి తీర్థ మహోత్సవం

**గాజువాక, పతాకం న్యూస్:** జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల వడ్లపూడి ఆర్ హెచ్ కాలనీ దుగ్గపు వానిపాలెం గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ దానప్ప తల్లి అమ్మవార తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారిని నగలతో అలంకరించారు. దుగ్గపు వానిపాలెం, కాశీ పాలెం యూత్ సభ్యులు అమ్మవారికి భారీ పూల తో అలంకరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక వైసీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు, వడ్లపూడి ఆర?స్ కాలనీలో ఉన్న గ్రామ ప్రజలు అమ్మవారిని పూలమాలవేసి దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో 87 వార్డు వైసీపీ అధ్యక్షులు బొడ్డ గోవింద, డివి అప్పారావు,ప్రగడ శ్రీనివాస్ ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బొడ్డ సన్యాసిరావు, ప్రగడ అప్పల నరసింహులు ,పిన్నింటి సంతోష్, చిత్రాడ వెంకటరమణ, ఆడారి శ్రీను,సరళన రమణ,అప్పిని సన్యాసిరావు, సరళ దానయ్య, దాక కొండలరావు,దాకా గోవిందా ,దుగ్గపు నరసింహమూర్తి, దుగ్గపు నర్సింగ్ రావు, బొడ్డ అప్పల సత్యం,పూడి గోపీనాథ్, నొక్కుల శంకర్, నొక్కుల మురళి,మల్ల సూరిబాబు, ప్రకాష్, అప్పిని శ్రీనివాస్, డివి రమణ,తదితరులు పాల్గొన్నారు.c

## చినదొడ్డిగల్లు గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాల స్వాధీనం - ఒకరి అరెస్ట్



**నక్కపల్లి, పతాకం న్యూస్:** నక్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చినదొడ్డిగల్లు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న ముందస్తు సమా చారం మేరకు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ మురళి పర్యవేక్షణలో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. నక్కపల్లి ఎస్సై మల్లేశ్వరరావు మరియు వారి సిబ్బంది చినదొడ్డిగల్లు గ్రామంలోని ఒక పాన్ షాపుపై దాడి చేశారు. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయానికి సిద్ధంగా ఉంచిన 161 మద్యం మరియు బీరు సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ మద్యం నిల్వలకు సంబంధించి గ్రామానికి చెందిన కె.రామకృష్ణ (40 ఏళ్లు) అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై నక్కపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించారు. మండలంలో ఎవరైనా చట్టవిరుద్ధంగా మద్యం విక్రయించినా లేదా నిల్వ ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.హెచ్.ఓ మురళి ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం తగదు



**డుంబ్రిగూడ, పతాకం న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచి, భూస్వాములు, పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చేం దుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'జీ రాం జీ' చట్టాన్ని తీసుకొచ్చిందని సీపీఎం మండల నాయకులు, గసభ మాజీ సర్పంచ్ సురేష్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. గసభ పంచాయతీలోని చిమిలిగూడ గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా గసభ మాజీ సర్పంచ్ మాట్లాడుతూ, ఈ చట్టం ద్వారా గ్రామీణ ఉపాధి హక్కును క్షీణింపజేసి, పెట్టుబడిదారులకు చౌక కూలీలు అందుబాటులో ఉండేలా చేస్తున్నారని ఆరోపించారు. ఎంజిఎన్ ఆర్ ఇ జి ఏ ను బలోపేతం చేయాలని, బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపడం సరికాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వంతాల శుక్ర, గెమ్మిలి మోహన్ దాస్, రాజారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు. రమణ,వసంత నాగేష్,టిడిపి పార్టీ ప్రెసిడెంట్ కలిమి సత్తిబాబు, గజాల నానాజీ, వడ్డీ శ్రీను, ఎర్ర ఈశ్వరరావు, వెలం కాయల బుజ్జి, ములకపాక నానాజీ, అగ్రహారపు రామకృష్ణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చటర్జీపురం భూ కేసులో అరెస్టయిన ఆదివాసీల విడుదల.. సిపిఐఎంఎల్ నాయకులు పరామర్శ

**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా రోలుగుంట మం డలం చటర్జీపురం గ్రామంలో భూ వివాద సంఘటనలో అరెస్టయిన ఎని మిది మంది ఆదివాసీలు విడుదల య్యారు. సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు వారిని సందర్శించి, పట్టుదల పోరాటానికి వెల్లడించారు. గ్రామంలో పూర్వీకుల నుంచి వచ్చిన భూములపై అక్రమ ఆక్రమణలకు పాల్పడిన అధికారులు, పోలిసులు ఆదివాసీలపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసుల్లో అరెస్టైన వారిని విడుదల చేయడంతో గ్రామస్థుల్లో సంతోషం నెలకొంది. సిపిఐఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి గతా బంగార్రావు, అఖిలభారత కిసాన్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి డి. హరినాథ్, రాష్ట్ర కమిటీ సభ్యులు మానికొండలచ్చ బాబు, కె. జనార్దన్లు ఆదివాసీలతో సమావేశమైనారు. జైలు బానిసత్వం, భూమి కోసం ఎదుర్కొన్న ఇబ్బందులు, ప్రస్తుత పరిస్థితులు తెలుసుకున్నారు. "ఎన్ని నిర్బంధాలు ఎదురైనా భూములు వదులుకోము. ఆదివాసీలకు భూములు దక్కే వరకు ఆందోళనలు, పోరాటాలు కొనసాగుతాయి. మా అందరికీ సిపిఐఎంఎల్ లిబరేషన్ పూర్తి అండగా ఉంటుంది" అని నాయకులు చెప్పారు.ప్రస్తుతం భూములు కోర్టు కేసుల్లో ఉన్నాయని, కోర్టు తీర్పు మేరకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రత్యేకంగా, పిఎస్ అజయ్ కుమార్పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయబడే వరకు పోరాటం ఆగదని, ఆదివాసీలపై కొత్త కుట్రలకు పాల్పడితే తీవ్రంగా ప్రతిఘటిస్తామని కె. జనార్దన్ హెచ్చరించారు.

# కొండమోడు-పేరేచర్ల హైవే విస్తరణ .. రూ.881.61 కోట్లతో శరవేగంగా పనులు



**గుంటూరు, పతాకం న్యూస్:** గుంటూరు నుంచి హైదరాబాద్ మార్గంలో పేరేచర్ల నుంచి కొండమోడు వరకు మార్గాన్ని విస్తరించాలనేది దశాబ్దాల నాటి కల. నాలుగు వరుసల రహదారి విస్తరణ ఎట్టకేలకు ప్రారంభమైంది. ఇందుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ పూర్తికావడంతో హైవే పనులు వేగంగా జరుగుతున్నాయి. 2027 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని ఎన్‌హెచ్ అధికారులు కాంట్రాక్టర్లకు లక్ష్యం నిర్దేశించారు. 2025 డిసెంబరు 31 నాటికి 10 శాతం లక్ష్యానికి గానూ 11.57 శాతం రహదారి పనులు పూర్తి అయ్యాయి.

ఈ మార్గంలో వాహనాల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో అందుకు అనుగుణంగా హైవే విస్తరణ జరగకపోవడంతో వరుసగా ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం నేషనల్ హైవ్గా గుర్తించి 167 ఏజీ నంబరును సైతం కేటాయించింది. ఈపీసీ విధానంలో టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు పనులు అప్పగించింది. పనుల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలించి లక్ష్యం మేర జరిగేలా చూస్తున్నామని జాతీయ రహదారుల సంస్థ కార్యనిర్వాహక ఇంజినీరు ఎన్.శ్రీనివాసరావు తెలిపారు.

పేరేచర్ల నుంచి కొండమోడు రహదారి విస్తరణ పూర్తి అయితే గనక గుంటూరు, అమరావతి నుంచి హైదరాబాద్‌కు రాకపోకలు సాగించే వారికి 40 కిలోమీటర్ల వరకు దూరం తగ్గుతుంది. ఆ మేరకు ఇంధనం కూడా ఆదా అవుతుంది. పల్నాడులో ఉన్న సిమెంట్ పరిశ్రమలు, పేరేచర్ల వద్ద క్వారీల నుంచి వచ్చే కంకర ఉత్పత్తుల రవాణాకు మార్గం సుగమం అవ్వనుంది. మిర్చి, పత్తి వంటి వాణిజ్య పంటల రవాణాకు సౌకర్యాలు పెరగడం వల్ల ఈ ప్రాంతం ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు లభిస్తుంది. ఈ రహదారిని 49.91 కిలోమీటర్ల మేర రూ.881.61 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఈ హైవేలో 4 బైపాస్‌లు వస్తాయి. కొండమోడు దగ్గర 2.72, సత్తెనపల్లి వద్ద 11.17, మేడికొండూరు సమీపంలో 5.34 కిలోమీటర్ల మేర బైపాస్‌లను నిర్మాణం చేపట్టనున్నారు. రెండు ప్రధాన వంతెనలు, 11 చిన్న వంతెనలను కూడా వస్తాయి. సత్తెనపల్లి దగ్గర 2, కొండమోడు, రెడ్డిగూడెం దగ్గర ఒక్కోటి చొప్పున మొత్తం 4 చోట్ల అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. ఆర్వోబీ 1, టోల్‌ప్లాజా 1 ఏర్పాటు చేస్తారు.

గుంటూరు నుంచి పల్నాడు, హైదరాబాద్ వెళ్లే వారికి ఇది అత్యంత అనుకూలం. కొండమోడు నుంచి పేరేచర్ల మార్గం ప్రస్తుతం 7 నుంచి 10 మీటర్ల వెడల్పుతో ఉండటంతో ఎక్కడో ఒక చోట నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. విస్తరణ పూర్తి అయితే హైదరాబాద్ నుంచి రాజధాని అమరావతికి ప్రయాణ సమయం తగ్గుతుంది. సీఆర్‌డీఏ నిర్మించే ఔటర్ రింగ్ రోడ్డుకి సత్తెనపల్లి వద్ద ఈ మార్గం అనుసంధానం అవుతుంది. 4 వరుసల విస్తరణలో ఒక్కొక్క వైపు 8.75 మీటర్ల వెడల్పు రహదారి, డివైడర్ 1.5 మీటర్లు, రెండువైపులా మార్జిన్‌లు కలిపి 22.5 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్నారు. మేడికొండూరులో 4 నుంచి 5 కిలోమీటర్లు బైపాస్, సత్తెనపల్లిలో 11 కిలోమీటర్ల బైపాస్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి.

## అవయవ మార్పిడి కేంద్రాలు 9 ఆసుపత్రుల్లోనేనా?: హైకోర్టు



**అమరావతి, పతాకం న్యూస్:** రాష్ట్రంలోని తొమ్మిది ప్రభుత్వ ఆసుపత్రిల్లో మాత్రమే అవయవ మార్పిడి కేంద్రాలు ఉండడంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. వసతులు ఉన్న అన్ని ఆసుపత్రిల్లో అవయవ మార్పిడి కేంద్రాల ఏర్పాటకు వైద్యులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించింది. రాష్ట్రంలోని ఇతర ఆసుపత్రిల్లో కూడా ఎక్కడెక్కడ ఏర్పాటు చేసే అవకాశం ఉందో వివరణ ఇవ్వాలని చీఫ్ జస్టిస్ దీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్ ధర్మాసనం ప్రభుత్వాన్ని ఇటీవల ఆదేశించింది. రాష్ట్రంలో ఉన్న వంద పడకలున్న అన్నీ ప్రభుత్వాసుపత్రులకు అవయవ మార్పిడి కేంద్రాల హోదానిచ్చేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ స్వచ్ఛంద సంస్థ గరీబ్‌గైడ్ అధ్యక్షులు జి.భార్గవి తొమ్మిదేళ్ల క్రితం వేసిన పిల్‌పై విచారణలో భావంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ ఒకటో తేదీకి వాయిదా వేసింది.

## రథసప్తమికి భక్తులకు అన్ని సదుపాయాలు



**అరసవల్లి, పతాకం న్యూస్:** రథసప్తమికి భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. అరసవల్లి దేవస్థానంలో నిర్వహిం చనున్న రథసప్తమి వేడుకలకు సంబంధిం చిన ఏర్పాట్లను ఎస్పీ మహేశ్వర రెడ్డి, జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఎమ్మెల్యే గొండు శంకర్ పరిశీలించారు. భక్తులకు సులభంగా శీఘ్ర దర్శనం లభించే విధంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. భక్తులు, వీఐపీలు, వీవీఐపీలు, దాతలు దర్శనాలకు ప్రత్యేక క్యూలైన్లు, భక్తులకు క్యూలైన్‌లో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల ఏర్పాటు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. ఏడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించాలని భావించామని, అయితే అనివార్య కారణాల వల్ల మూడురోజుల పాటు ఈనెల 23 నుంచి 25 వరకు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆర్డీవో సాయి ప్రత్యూష, డీఎస్పీ వివేకానంద, ఆలయ ఈవో కేఎన్‌వీడీవీ ప్రసాద్, ఉత్సవాల ప్రత్యేక అధికారి శోభారాణి తదితరులు ఆలయం లోపల, వెలుపల చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.

## అప్పలరాజుపై పీడీ యాక్ట్‌ను తొలగించి వెంటనే విడుదల చేయాలి




**విశాఖపట్నం, పతాకం న్యూస్:** రైతు సంఘం నాయకులు ఎం. అప్పలరాజు పై పిడి యాక్ట్ తొలగించి, ఆయ నను వెంటనే విడుదల చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మద్దెల సుబ్బన్న డిమాండ్ చేశారు. అప్పలరాజు పై పిడి చట్టం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎల్ఐసి దరి అం బేద్కర్ విగ్రహం వద్ద, కెవిపిఎస్, మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట లో బల్క్ డ్రగ్ ప్లాంట్ ను రద్దుచేయాలని మత్స్యకారులు చేసిన ఆందోళనకు అప్పలరాజు మద్దతు తెలిపారని, ప్రజా సమస్యలపై పోరాడే అప్పలరాజును పిడి యాక్ట్ పెట్టి అరెస్టు చేయడం దుర్మార్గమని అన్నారు. ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో వున్నప్పుడు మత్యకారులకు, ఆ ప్రాంత రైతులకు తీవ్ర నష్టం కలిగించే బల్క్ డ్రగ్ ప్లాంట్‌ను తాము అధికారంలోకి వస్తే అడ్డుకుంటామని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట మార్చడం కూటమి నాయకులకు తగదన్నారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వై.రాజు మాట్లాడుతూ ..నక్కపల్లి ప్రాంత ప్రజాభిప్రాయాన్ని గౌరవించి, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే బల్క్ డ్రగ్ ప్లాంట్‌ను రద్దుచేయాలనడం అప్పలరాజు చేసిన తప్పా అని ప్రశ్నించారు. అధికారం ఉందికదా అని ప్రజాస్వామ్య సూత్రా లను గాలికి వదిలేసి పెట్టుబడిదారులకు వంత పాడడం తగదని అన్నారు. మత్స్యకార్మిక సంఘం విశాఖ జిల్లా కార్యదర్శి కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సంఘ వ్యతిరేక శక్తులు, రౌడీలు గూండాలపై పెట్టే పిడి యాక్ట్ రైతు సంఘం నాయకులు అప్పలరాజు పై పెట్టడం పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ప్రజా నాయకులపై నియంతృత్వ చర్యలు చేపట్టడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో కూరపాటి అప్పారావు, పరదేశి నాయుడు, రమణ, వీరబాబు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో రిపబ్లిక్ డే వేడుకలకు ఏర్పాట్లు



**అమరావతి, పతాకం న్యూస్:** జనవరి 26న మరో అపూర్వ ఘట్టానికి ప్రజా రాజధాని అమరావతి వేదిక కానుంది. తొలి సారి గణతంత్ర దినోత్సవ వేడుకలకు వైభవంగా జరుపుకునేందుకు సిద్ధమవుతోంది. రాజధాని ప్రాంతం నడిబొడ్డున తొలిసారి జరగబోయే వేడుకలకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పరేడ్ గ్రౌండ్, సహా ప్రధాన వేదిక పనులు వేగంగా జరుగుతున్నాయి. వేడుకల నిర్వహణ ద్వారా రాజధానికి ప్రాభవం పెరిగేలా సరికొత్త నిర్ణయాలు తీసుకుని ప్రభుత్వం అమలు చేస్తోంది.

అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుంచి రాజధాని ప్రాంతంలో పరిపాలన పరమైన కార్యకలాపాలను ముమ్మరం చేసిన కూటమి సర్కారు గత ప్రభుత్వం మసకబార్చిన అమరావతి వైభవాన్ని పునరుద్ధరించేలా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఓ వైపు పాలనను పరుగులు పెట్టిస్తూనే మరోవైపు నిర్మాణాలనూ పరుగులు పెట్టిస్తోంది. ఏడాదిన్నరలోనే మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారుల భవన సముదాయాల నిర్మాణాలను దాదాపు పూర్తి చేసిన సర్కారు ప్రభుత్వ భవన సముదాయాల నిర్మాణాలు ప్రారంభించి శరవేగంగా పనులు చేస్తోంది.

అమరావతి ప్రాభవాన్ని పెంచడమే లక్ష్యంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి గణతంత్ర దినోత్సవాలను రాజధాని ప్రాంతంలోనే జరపాలని నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాలతో రంగంలోకి దిగిన అధికారులు రాజధాని అమరావతి నడిబొడ్డున వేడుకలు ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు శరవేగంగా చేస్తున్నారు. అమరావతి కోర్ సిటీలో రిపబ్లిక్ వేడుకలు అత్యంత వైభవంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయించిన దృష్ట్యా అందుకు తగ్గట్లుగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం నేలపాడులోని హైకోర్టు భవనం సమీపంలో విశాలప్రాంతంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ప్రజా రాజధాని అమరావతిలో నిర్మిస్తోన్న గవర్నమెంట్ కాంప్లెక్స్?లోని బ్లాక్-ఐ వేదికగా గణతంత్ర దినోత్సవం జరగనుంది. గవర్నర్ అబ్దుల్ నజీర్ సహా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా అధికార యంత్రాంగం వేడుకలకు హాజరవుతున్న దృష్ట్యా ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. 20 ఎకరాల పైగా విస్తీర్ణంలో పరేడ్ గ్రౌండ్‌ను శరవేగంగా నిర్మిస్తున్నారు. ఆకర్షణీ యంగా తీర్చి దిద్దుతున్నారు. అతిథులకు ఎక్కడా చిన్నపాటి అసౌకర్యం కూడా కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. విశాల ప్రాంతంలో ప్రధాన వేదిక, పరేడ్ ట్రాక్ అండ్ గ్యాలరీ ఏర్పాటు పనులు తుదిదశకు చేరుకున్నాయి. రిపబ్లిక్ డేకు రెండు రోజుల ముందే పరేడ్ గ్రౌండ్ పనుల పూర్తి చేసేలా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది.

## లోయలో పడిన సైనిక వాహనం.. 10 మంది సైనికులు మృతి

**శ్రీనగర్:** జమ్ముకాశ్మీర్‌లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ఆర్మీ వాహనం లోయలో పడిన ఘటనలో 10మంది సైనికులు మరణించారు. ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయని సీనియర్ ఆర్మీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. భద్వేరా-చంభా అంతర్రాష్ట రహదారి వెంబడి ఖన్నీ టాప్ వద్ద గురువారం ఈ ప్రమాదం జరిగింది. సిబ్బందితో వెళుతున్న బుల్లెట్ ప్రూఫ్ ఆర్మీ వాహనంపై హై-ఆలిటిట్యూట్ పోస్ట్ వద్ద సుమారు 20 అడుగుల లోయలో పడిపోయింది. డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో లోయపడినట్లు తెలుస్తోంది. ఆర్మీ, పోలీసులు సంయుక్తంగా సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలంలోనే నలుగురు సైనికులు మరణించారు. గాయాలపాలైన తొమ్మిది మందిని రక్షించారు. వారిలో తీవ్రంగా



గాయపడిన ముగ్గురు సైనికులను ప్రత్యేక చికిత్స కోసం ఉధంపూర్‌లోని సైనిక ఆస్పత్రికి

# హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌తో ఇబ్బందులు వస్తాయా?

చదువులు, ఉద్యోగమే కాదు, నేటి యువతకు బట్టతలా ఓ సమస్యే. దీని బారి నుంచి తప్పించుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తుంటారు. అందులో, ఒకటే హెయిర్? ట్రాన్స్‌ప్లాంటేషన్. ఈ క్రమంలో దీనికి కొన్ని జాగ్రత్తలు అవసరమంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! జీవనశైలి, ఆహారపు అలవాట్లు, మానసిక అనారోగ్యం, వాతావరణ కాలుష్యం బట్టతలను తొందరగా తెచ్చిపెడతాయి. అంతేకాదు, వంశపారం పర్యంగా వచ్చే సమస్యల్లో బట్టతల ఒకటని మరిచి ఆందోళన చెందుతున్నారు. దీంతో కొందరు ప్రచార ప్రకటనలను నమ్మి, నూనెలు, మందులు, ఇంజెక్షన్లు వాడినంత మాత్రాన జుట్టు రాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అనాజెన్ : ఇది ఫస్ట్ స్టేజ్. జుట్టు కుదుళ్లలో చీలికలు ఏర్పడి వెంట్రుకలు పట్టు కోల్పోయి, ఎక్కువగా రాలిపోతుంటాయి. కెటాజెన్ : అనాజెన్ ఫలితంగా ఇది మొదలవుతుంది. ఈ స్టేజ్?లో జుట్టు పెరగడం తగ్గి బట్టతల ఆనవాళ్లు కనిపిస్తాయి.

టెలోజెన్ : ఈ దశలో సమస్య తీవ్రమై కొత్త జుట్టు రావడం ఆగిపోతుంది.

కృత్రిమ కురులు : తల వెనకున్న చర్మంతో పాటే వెంట్రుకలను తీసుకొని ఒక్కొక్క దాన్ని విడగొట్టి మనకు కావాల్సిన చోట నాటడం హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌లో ఒక విధానం. అయితే, కొన్ని రకాల సమస్యలు వస్తుండటంతో ప్రస్తుతం ఈ పద్ధతిని వాడటం లేదు.

రెండో విధానం : వెంట్రుకలను తీసుకొని కావాల్సిన చోట నాటడం. దీంతో మూడు నాలుగు రోజుల్లో మామూలు స్థితికి వచ్చేస్తారు. మూడు నెలల తర్వాత డాక్టర్లు ఇచ్చే మందులతో జుట్టు ఒత్తుగా వస్తుంది.

ఎప్పుడు హెయిర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించుకోవాలని చాలామందికి సందేహంగా ఉంటుంది.



అయితే, అందరికీ ఈ పద్ధతి అవసరం పడకపోవచ్చంటున్నారు నిపుణులు. పూర్తిగా బట్టతల వచ్చిన వారికి మాత్రమే డాక్టర్లు ఈ విధానాన్ని సిఫారసు చేస్తారు.

చికిత్సలోనూ మహిళల్లో 3, పురుషుల్లో 6 గ్రేడ్లు ఉంటాయి. ఇందులో పురుషుల్లో 4, 5వ గ్రేడ్‌కు హెయిర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేస్తారు.

దాదాపు జుట్టు అంతా రాలిపోయిన తర్వాత, చికిత్సకు అనుకూలంగా ఉన్న వాళ్లకు మాత్రమే చేస్తారు.

అలాగే, ఇప్పటికే మందులు వాడుతూ జుట్టు పల్చగా మారి, బట్టతల కనబడుతున్న వారికి దీనిని సూచిస్తారు.

హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సమయంలో ఇచ్చే అనస్థీషియా వల్లే అనేక సమస్యలు వస్తాయంటున్నారు నిపుణులు.

నూటిలో ఒక్కరిద్దరిలో మాత్రమే వీటిని ముందుగా గుర్తించవచ్చు.

అందుకే చికిత్సకు ముందే రక్తపోటు, మధుమేహం, లివర్, కిడ్నీకి సంబంధించిన పరీక్షలు చేస్తారు.

అనస్థీషియా టెస్టింగ్ డోస్ ఇచ్చిన తర్వాత ఎలాంటి అలెర్జీలు రాకపోతేనే చికిత్స ప్రారంభిస్తారు.

రెండో ప్రధాన సమస్య హెయిర్ రూట్ ఇన్‌ఫెక్షన్. దీన్ని ఫాలిక్యులైటిస్ అంటారు. తలను శుభ్రంగా ఉంచకపోయినా, డాక్టర్ల పర్యవేక్షణలో నిర్లక్ష్యంగా ఉన్నా దీనికి అవకాశముంటుంది. అందుకే, చికిత్స తర్వాత ఇది రాకుండా జాగ్రత్తగా ఉండాలి.

చికిత్స తీసుకున్న 3-4 రోజుల వరకు విశ్రాంతి తప్పనిసరిగా తీసుకోవాలంటున్నారు నిపుణులు. అయితే, ఇప్పుడు అందుబాటులో ఉన్న అధునిక సాంకేతికత వల్ల చికిత్స ఈజీగానే పూర్తవుతుంది.

3 రోజుల విశ్రాంతి తర్వాత 4వ రోజు నుంచి తలపై క్యాప్ పెట్టుకుని పని చేసుకోవచ్చు. రెండు వారాల తర్వాత మందులు వాడవచ్చు. నెల తర్వాత వ్యాయామమూ ప్రారంభించవచ్చు.

జుట్టు ఎప్పుడు వస్తుంది, ఒత్తుగా ఎప్పుడు పెరుగుతుందని చాలా మందికి సందేహంగా ఉంటుంది. చికిత్స తీసుకున్న 3 నెలల తర్వాత జుట్టు పెరగడం మొదలైతే, ఏడాదికి ఫలితం కనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, చికిత్స అనంతరం డాక్టర్లు సలహాలు, సూచనల మేరకు జుట్టును సంరక్షించుకోవాలి. వెనకాల ఉన్న సహజమైన జుట్టు సన్నగా కాకుండా చూసుకోవాలి. ఒకవేళ కోల్పోతే హెయిర్? ట్రాన్స్?ప్లాంటేషన్ వల్ల సరైన ఫలితం లేదని అనుకునే అవకాశం ఉంటుంది.

జుట్టు విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. సరైన ఆహారం, నిద్ర లేకపోతే హార్మోన్లలో మార్పులు వచ్చి ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంటుంది. వైద్యపరీక్షలు చేయించుకునే టైంలో అనుభవం కలిగిన డాక్టర్లును సంప్రదించడం మంచిది. ప్రతిరోజూ సరైన పోషకాహారం, తగినంత నిద్ర తప్పనిసరిగా ఉండాలి. యోగా, వ్యాయామం, క్రీడల్ని దినచర్యలో భాగం చేసుకోవాలి. రోజు మార్చి రోజు జుట్టుకు నూనె రాసుకొని తలస్నానం చేయడం మంచిది. కుదుళ్లకు రక్త సరఫరా జరిగి జుట్టు బలంగా మారడానికి తలకు మర్దనా చేస్తుండాలి.

# బ్లాక్ హెడ్స్‌ను దూరం చేసుకోవాలంటే..



మనలో చాలా మంది ఫేస్ క్లియర్?గా కనిపించాలనుకుని చాలానే ప్రయత్నాలు చేస్తారు. అయితే, అలాంటప్పుడు ముక్కు, కళ్ల కింద ఉండే బ్లాక్ హెడ్స్, నల్లని వలయాలను మరిచిపోతారు. మరీ ముఖ్యంగా ముక్కుపై బ్లాక్‌హెడ్స్ చాలా మంది ఫేస్ చేసే ప్రాబ్లమ్. ఇది మొత్తం అందాన్ని పాడు చేస్తుంది. చర్మ రంధ్రాల్లో మురికి పేరుకుపోవడం, చర్మంలో మెలనిన్ ఎక్కువగా ప్రొడ్యూస్ అయితే బ్లాక్ మెడ్స్ ఏర్పడతాయి. వీటిని ఇంట్లోనే చిట్కాలతో దూరం చేసుకోవచ్చు. అలాంటి ఓ టిప్ గురించి తెలుసుకోండి.

బియ్యంపిండి అనేది చర్మంపై ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తుంది. మృతకణాల కారణంగా బ్లాక్ హెడ్స్ ఏర్పడతాయి. వాటిని దూరం చేయడానికి బియ్యం పిండి హెల్ప్ చేస్తుంది. ఇందులోని గుణాలు చర్మంలోని మురికిని తొలగిస్తాయి. బియ్యంపిండి చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా చేస్తాయి.


చర్మంపై చక్కెర కూడా మంచి స్క్రబ్బర్‌లా పనిచేస్తుంది. బ్లాక్‌వాడ్స్‌ని దూరం చేయడంలో చక్కెర ముందుంటుంది. కానీ, చక్కెరని ముఖంపై నేరుగా అప్లై చేయొద్దు. మృత చర్మ కణాలను తొలగించి చర్మాన్ని పునరుజ్జీవింప జేయడంలో చక్కెర బాగా హెల్ప్ చేస్తుంది. బ్లాక్ హెడ్స్?ని దూరం చేయడంలో చక్కెర ముందుంటుంది.

దాల్చిన చెక్కలో యాంటీ సెప్టిక్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది మొటి మొటిమలు, బ్లాక్ హెడ్స్‌ని పోగొట్టడంలో హెల్ప్ చేస్తాయి. ఈ మసాలా పదార్థంతో తయారైన క్రీమ్స్, లోషన్లతో మచ్చలు, మొటిమలు దూరం చేస్తాయి. రంధ్రాలను కూడా మూసివేస్తాయి. ఈ పుదీనా ఫేస్‌ప్యాక్స్‌తో మొటిమలు, మచ్చలు దూరమై ముఖం మెరుస్తుంది..?

చర్మాన్ని మెరిపించడంలో సహజ నివారణ అయిన నిమ్మరసం కూడా బానే పనిచేస్తుంది. నిమ్మరసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇందులో నల్లమచ్చలు, మొటిమలు, బ్లాక్?హెడ్స్?ని దూరం చేసే గుణాలు ఉన్నాయి. దీనిని రాయడం వల్ల చర్మ రంగు కూడా కాంతివంతంగా మారుతుంది.

చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో తేనె బాగా పనిచేస్తుంది. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. చర్మానికి తగినంత తేమని అందించడంలో తేనె సాయపడుతుంది. ఇందులో విటమిన్స్, ఖనిజాలు, అమైనా ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇది చర్మాన్ని పోషిస్తుంది.

1 టీ స్పూన్ దాల్చిన చెక్క పొడి, అరటీస్పూన్ పంచదార, కొద్దిగా తేనె, 1 టేబుల్ స్పూన్ బియ్యంపిండి కలపాలి. ఇప్పుడు అందులో కాస్తా నిమ్మరసం వేసి కలపాలి. ముఖానికి ఆవిరి పట్టి ఇప్పు తయారు చేసిన ప్యాక్?ని అప్లై చేయాలి. పదినిమిషాల పాటు అలానే ఉంచి తర్వాత మసాజ్ చేస్తూ ఈ ప్యాక్‌ని క్లీన్ చేసుకోవాలి.



# శ్రీశైలం ప్రాజెక్టుకు రక్షణ చర్యలు..!

## ప్లంజ్‌పూల్‌గుంత పూడ్చివేతకు మోక్షం.. డ్యాం సిలిండర్ల మరమ్మతులు



**శ్రీశైలం, పతాకం న్యూస్:** శ్రీశైలం.. తెలుగు రాష్ట్రాలకు సాగు, తాగునీరు అందించడంతో పాటు విద్యుత్తు ఉత్పత్తి చేసే బహుళార్థక సాధక ప్రాజెక్టు. ముఖ్యంగా నిత్యం కరువు, వలసలతో తల్లడిలే రాయలసీమ ప్రాంతం రైతుల జీవనాడి. డ్యాం గరిష్ఠ నీటి మట్టం 885 అడుగులు, పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు. 2009 అక్టోబరులో 25.5 లక్షల క్యూసెక్కులకు పైగా అత్యంత భారీ వరద రావడంతో ప్రాజెక్టు భారీగా దెబ్బతింది. డ్యాం పర్యవేక్షణ, మరమ్మతులకు కీలకమైన అప్రోచ్ రోడ్డు వరదకు కొట్టుకుపోయింది. ప్రాజెక్టు గేట్లు దిగువన ఆప్రాన్ ముందు భాగంలో ప్లంజ్‌పూల్ భారీ గొయ్యి ఏర్ప డింది. ప్రాజెక్టు పునాదుల కంటే లోతులో ఈ గుంత ఉన్నట్లు ఇప్పటికే నిపుణులు గుర్తించారు. ప్లంజ్‌పూల్ గొయ్యి విస్తరించకుండా డ్యాం పునాదులకు రక్షణగా ఏర్పాటు చేసిన ప్రొటెక్టివ్ స్టీల్ సిలిండర్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం నామమాత్రపు మరమ్మతులతో సరిపుచ్చింది. రాష్ట్ర విభజన తరువాత 2014 సెప్టెంబరు 23న ఢిల్లీలో కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ శ్రీశైలం ప్రాజెక్టు భద్రత, నిర్వహణ లోపాలను అధ్యయనం కోసం తొలిసారిగా నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. ఆ తరువాత పదేళ్లలో కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) మాజీ చైర్మన్ డాక్టర్ వైకే మూర్తి ఆధ్వర్యంలోని నిపుణుల కమిటీ, సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్, డ్యాం భద్రత నిపుణుడు ఏబీ పాండ్యా ఆధ్వర్యంలో మరో కమిటీ, ఎన్‌డీఎస్‌ఏ చైర్మన్ వివేక్ త్రిపాఠి నేతృత్వంలోని నిపుణుల కమిటీ.. ఇలా అనేక మంది నిపుణుల కమిటీలు, ప్యానెళ్లు ప్రాజెక్టును సందర్శించారు. డ్యాం భద్రతపై పలు లోపాలను ఎత్తిచూపారు. అదే క్రమంలో భద్రతకు తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టాల్సిన మరమ్మతులపై పలు సూచనలు, సిఫార్సులు చేశారు. అధ్యయనాల్లోనే గత టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లు కాలం గడిచిపోయింది. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం హయాంలో మరమ్మతులు, నిర్వహణకు నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది.

శ్రీశైలం డ్యాంను 2025 ఏప్రిల్‌లో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) చైర్మన్ అనిల్‌జైన్ సందర్శించారు. డ్యాం రక్షణ కోసం ఏర్పాటు చేసిన ప్రొటెక్టివ్ స్టీల్ సిలిండర్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నట్లు గుర్తించారు. వీటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయకపోతే.. ప్రమాదకరంగా మరిన ప్లంజ్‌పూల్ గుంత మరింతగా విస్తరించి డ్యాం పునాదులకే ప్రమాదంగా మారుతుందని ఆయన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఆయన సూచనల మేరకు కూటమి ప్రభుత్వం ప్లంజ్‌పూల్ గొయ్యి తీవ్రతపై పూణేకు సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీ ఆర్‌ఎస్) సంస్థ, డ్యాంకు రక్షణగా ఏర్పాటు చేసిన సిలిండర్ల దుస్థితిపై విశాఖకు చెందిన సిలైన్ ఆఫ్‌షోర్ డైవింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో అధ్యయనం చేయించారు. వివిధ పద్ధతుల్లో ప్లంజ్‌పూల్ గుంతపై ఆధ్యయనం చేసిన సీడబ్ల్యూపీఆర్‌ఎస్ సంస్థ ప్లంజ్‌పూల్ గుంత 43-45 మీటర్లు లోతు, 400 మీటర్లు పొడవు, 270 మీటర్లు వెడల్పుతో ఉందని, 2018 నాటి గుంత లోతుతో పోలిస్తే పెద్దగా తేడా లేకపోయినా.. డ్యాం ఆనకట్ట పునాదుల లోతు కంటే ప్లంజ్‌పూల్ గుంత లోతే ఎక్కువగా ఉందని నివేదిక ఇచ్చింది. అలాగే డ్యాం భద్రతలో ఎంతో కీలకమైన ప్రొటెక్టీవ్ స్టీల్ సిలిండర్ల తాజా పరిస్థితిపై అధ్యయనం చేసిన సీలైన్ ఆఫ్‌షోర్ డైవింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 62 సిలిండర్లు పూర్తిగా దెబ్బతిని శిథిలావస్థకు చేరుకున్నాయని, కొన్ని సిలిండర్లు నీటిలో ఎలాంటి ఆధా రం లేకుండా తేలుతున్నట్లు గుర్తిం చాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డ్రిల్లింగ్ చేసి కొత్త ప్రొటెక్టీవ్ సిలిండర్లు ఏర్పాటు చేయాలని నివేదిక ఇచ్చింది.

# ట్రావెల్స్ బస్సు-కంటైనర్ ఢీకొని

# ముగ్గురి మృతి



**నంద్యాల, పతాకం న్యూస్:** నంద్యాల జిల్లా శిరివెళ్లమెట్ట దగ్గర కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిపై అర్ధరాత్రి ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, కంటైనర్ లారీ ఢీకొని ముగ్గురు మృతిచెందారు. బస్సు టైర్ ఒక్కసారిగా పేలి పోవడంతో డివైడర్‌ను దాటి వెళ్లిపోయి.. ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీని ఢీకొంది. దీంతో బస్సులో మంటలు చెలరేగాయి. ప్రమాదంలో కడప జిల్లాకు చెందిన బస్సు డ్రైవర్ భాస్కర్ దుర్మరణం చెందగా, కంటైనర్ లారీలోని డ్రైవర్, క్లీనర్‌లు క్యాబిన్‌లో చిక్కుకుపోయి సజీవ దహనం అయ్యారు. వీరి మృతదేహాలు మాంసపు ముద్దలుగా మారిపోయాయి.

బస్సులోని ద్విచక్రవాహనాలు కూడా మంటల్లో కాలిపోయాయి. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 36 మంది ప్రయాణికులు ఉన్నట్టు తెలుస్తోంది. మంటలు చెలరేగడంతో ప్రయాణికులు అప్రమత్తమై తమ ప్రాణాలను కాపాడుకున్నారు. కొందరు క్షతగాత్రులకు నంద్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో బస్సు ప్రయాణికులు సురక్షితంగా బయటపడటానికి స్థానికులు, వాహనదారులు, బస్సు క్లీనర్ సహాయం చేశారు.

ప్రమాద సమాచారం తెలియగానే నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్ కుమార్ ప్రమాద స్థలానికి చేరుకున్నారు. శిరివెళ్ల మండల పరిధిలో జరిగిన ఈ ఘటన జిల్లాలో భయాందోళన కలిగించింది. పోలీసులు కంటైనర్ డ్రైవర్, క్లీనర్ వివరాలు సేకరిస్తున్నారు. ఈ ప్రమాదం కారణాలపై దర్యాప్తు జరుగుతోంది.




# టీ20 వరల్డ్ కప్ నుంచి బంగ్లాదేశ్ ఔట్..

## భారత్‌లో ఆడేందుకు నిరాకరణ



టీ20 ప్రపంచకప్ 2026లో ఆడకూడదని బంగ్లాదేశ్ సంచలన నిర్ణయం తీసుకుంది. భారత్‌లో జరిగే మ్యాచ్‌లు ఆడేందుకు తమ జట్టు నిరాకరిస్తున్నట్లు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ స్పష్టం చేసింది. భద్రతాపరమైన ఆందోళనలు, రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. దీంతో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్‌ను టోర్నీలోకి తీసుకుంటున్నట్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రకటించింది. తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని బీసీబీ చేసిన విజ్ఞప్తిని ఐసీసీ తిరస్కరించింది. జనవరి 21న జరిగిన బోర్డు సమావేశంలో ఈ విషయంపై చర్చించిన ఐసీసీ, భారత్‌లో భద్రతా సమస్యలు లేవని, షెడ్యూల్‌ను మార్చడం సాధ్యం కాదని తేల్చిచెప్పింది. భారత్‌లో ఆడేందుకు బంగ్లాదేశ్‌కు ఒక రోజు గడువు ఇవ్వగా, బీసీబీ ఆ ప్రతిపాదనను కూడా తోసిపుచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఢాకాలో బీసీబీ అధ్యక్షుడు అమినుల్ ఇస్లాం, క్రీడా సలహాదారు అసిఫ్ నజ్రుల్, ఆటగాళ్లు లిట్టన్ దాస్, నజ్ముల్ హొస్సేన్ షాంటో తదితరులతో సమావేశమయ్యారు. ప్రపంచకప్ ఆడాలనే ఆసక్తి ఆటగాళ్లకు ఉన్నప్పటికీ, ప్రభుత్వ నిర్ణయానికే కట్టుబడి ఉండాలని నిర్ణయించారు. "మేం ఐసీసీతో చర్చలు కొనసాగిస్తాం, మా పోరాటం ఆపబోం" అని బీసీబీ అధ్యక్షుడు ఈ సందర్భంగా తెలిపారు.

గతంలో ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను ఐపీఎల్ నుంచి తప్పించినప్పటి నుంచి ఇరు దేశాల క్రికెట్ బోర్డుల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. తాజా వివాదం దానికి కొనసాగింపుగా భావిస్తున్నారు. టోర్నీ నుంచి తప్పుకున్నా 2022 ఐసీసీ ఒప్పందం ప్రకారం ఆర్థికంగా ఎలాంటి నష్టం ఉండదని బీసీబీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడు గ్రూప్-సిలో ఇంగ్లండ్, వెస్టిండీస్ వంటి జట్లతో బంగ్లాదేశ్ బదులు స్కాట్లాండ్ తలపడనుంది.

## మొదటి టీ20లో

# న్యూజిలాండ్‌పై టీమిండియా ఘన విజయం



పొట్టి ఫార్మాట్‌లో తనకు తిరుగులేదని టీమిండియా నిరూపించింది. టీ20 వరల్డ్ కప్‌నకు సన్నాహకమైన న్యూజిలాండ్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఘనమైన బోణీ చేసింది. మొదటి టీ20లో 48 పరుగులతో విజయం సాధించింది. మొదట భారత్ 20 ఓవర్లలో 238/7 స్కోరు చేసింది. అభిషేక్ శర్మ (35 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సలతో 84) సునామీ ఇన్నింగ్స్ ఆడగా, రింకూ సింగ్ (20 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సలతో 44 నాటౌట్) తనదైన శైలిలో చెలరేగాడు. సూర్య కుమార్ (22 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 32), హార్దిక్ (16 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 25) సత్తా చాటారు. డఫి, జేమిసన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఛేదనలో న్యూజిలాండ్ 20 ఓవర్లలో 190/7 స్కోరుకే పరిమితమై ఓడింది. గ్లెన్ ఫిలిప్స్ (40 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సలతో 78), చాప్‌మన్? (24 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలతో 39) రాణించారు. శివమ్ దూబే, వరుణ్ చెరో రెండు వికెట్లు తీశారు. అభిషేక్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు. భారీ ఛేదనలో హిట్టర్లు కాన్వే (0), రచిన్ (1) విఫలమయ్యారు. కానీ రాబిన్సన్, ఫిలిప్స్ ధాటిగా ఆడడంతో పవర్ ప్లేలో కివీస్ 50/2తో నిలిచింది. తన మొదటి ఓవర్లోనే రాబిన్సన్ (21)ను అవుట్ చేసిన వరుణ్? ప్రత్యర్థికి షాకిచ్చాడు. ఈ దశలో చాప్‌మన్ జతగా ఫిలిప్స్ భారత్ బౌలర్లను వణికించి జట్టును రేస్‌లో నిలిపాడు. ఫిలిప్స్‌ను పెవిలియన్ చేర్చిన అక్షర్ భారత్‌కు ఊరటనిచ్చాడు. చాప్‌మన్‌ను వరుణ్ బలిగొన్నాడు. తర్వాత మిచెల్ (28), కెప్టెన్ శాంట్నర్ (20 నాటౌట్) భాగస్వామ్యం ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించింది.

టీ20 ప్రపంచ కప్‌నకు ముందు కీలకమైన సిరీస్‌లో తమకు అందివచ్చిన తొలి అవకాశాన్ని సంజూ శాంసన్, ఇషాన్ కిషన్ సద్వినియోగం చేసుకోలేక పోయారు. అయితే అభిషేక్ ఎడాపెడా షాట్లతో బౌలర్లను బెంబేలెత్తించగా, ఆపై రింకూ తనదైన శైలిలో విజృంభించడంతో భారత్ భారీస్కోరు చేసింది. ఇన్నింగ్స్ తొలి ఓవర్ చివరి బంతికి సిక్స్‌తో అభిషేక్ సునామీ ఇన్నింగ్స్‌కు తెరతీయగా జేమిసన్ వేసిన రెండో ఓవర్‌లో 4,4తో సంజూ బ్యాట్ ఝుళిపించాడు. కానీ ఇదే ఓవర్‌లో సంజూ (10)ను జేమిసన్ క్యాచవుట్ చేయగా, తదుపరి ఓవర్లో కిషన్ (8)ను డఫీ పెవిలియన్ చేర్చాడు. దాంతో 27/2తో భారత్ కష్టాల్లో పడింది. చాలాకాలంగా ఫామ్‌లేమితో బాధపడుతున్న కెప్టెన్ సూర్య వచ్చీరావడంతో బౌండరీ కొట్టడంతో పాటు ఆపై క్లార్క్ ఓవర్లో మరో ఫోర్? కొట్టి ఆత్మవిశ్వాసంతో కనిపించాడు. జేమిసన్ ఓవర్లో 2 సిక్సర్లు దంచిన అభిషేక్.. క్లార్క్ ఓవర్లో మరో 2 సిక్సర్లతో చెలరేగాడు. దాంతో పవర్‌ప్లేలో భారత్ 68/2తో నిలిచింది. ఫిలిప్స్ వేసిన ఏడో ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లతో విరుచుకుపడిన అభిషేక్ ఆపై హాఫ్ సెంచరీని కూడా పూర్తి చేశాడు. శాంట్నర్ ఓవర్లో అభిషేక్ చూడముచ్చటైన సిక్సర్‌తో 9వ ఓవర్లోనే టీమిండియా స్కోరు సెంచరీ దాటింది. సోధీ ఓవర్లో 4,4 సాధించిన సూర్య అదే జోరును కొనసాగించలేకపోయాడు. శాంట్నర్ ఓవర్‌లో భారీ షాట్ సంధించబోయి రాబిన్సన్‌కు దొరికిపోయాడు. ఫలితంగా 99 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. సోధీ బౌలింగ్‌లో 4,6,6తో దుమ్ము రేపిన అభిషేక్ మరో భారీషాట్ కొట్టే యత్నంలో నిష్క్రమించాడు. శివమ్‌దూబే (9) నిరాశపర్చగా..ఉన్న కొద్దిసేపూ ధనాధన్ షాట్లతో అలరించిన హార్దిక్ పాండ్యా 16వ ఓవర్లో అవుటయ్యాడు.




# అంకెలు ముఖ్యం కాదు.. ఆడియన్స్ రెస్పాన్స్ కావాలి: శర్వానంద్



సినిమా ప్రపంచంలో అప్పుడప్పుడు కొంతమంది హీరోలు చేసే కామెంట్స్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారుతుంటాయి. ముఖ్యంగా ఈ రోజుల్లో సినిమా హిట్టా ఫట్టా అనే దానికంటే, బాక్సాఫీస్ వద్ద ఎన్ని కోట్లు వసూలు చేసింది అనే లెక్కలకే ప్రాధాన్యత పెరిగిపోయింది. వందల కోట్ల పోస్టర్లు వేయడం ఒక ట్రెండ్‌గా మారింది. అయితే లేటెస్ట్‌గా యంగ్ హీరో శర్వానంద్ అంకెల హడావుడిపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. సంక్రాంతికి అతని నుంచి వచ్చిన 'నారీ నారీ నడుమ మురారి' సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాన్ని అందుకుంటోంది. దీంతో మూవీటీమ్ ఇటీవల ఓ చిట్‌చాట్ నిర్వహించింది. ఇందులో శర్వానంద్ చేసిన కామెంట్స్ ఆలోచింపజేసేలా ఉన్నాయి. ఇంతకీ ఆ కామెంట్స్ ఏంటంటే.. సినిమాలకు ఇచ్చే కలెక్షన్ల పోస్టర్ల విషయంలో తనకున్న అభిప్రాయాన్ని శర్వా చాలా స్పష్టంగా చెప్పారు. సినిమా బాగుంటే జనాలు థియేటర్లకు వస్తారని, అది హౌస్‌ఫుల్ బోర్డుల రూపంలోనే కనిపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. తనకు ఈ అంకెల లెక్కల మీద అస్సలు ఆసక్తి లేదని, అందుకే ఏ నిర్మాతను కూడా ఇప్పటివరకు కలెక్షన్ల గురించి అడగలేదని వెల్లడించారు.

తన కెరీర్‌లో బాక్సాఫీస్ లెక్కల కంటే ఆడియన్స్ ఇచ్చే రెస్పాన్స్‌కు ఎక్కువ విలువ ఇస్తానని శర్వానంద్ పేర్కొన్నారు. "శతమానం భవతి సినిమా టైమ్‌లోనే, అంటే దాదాపు ఆరు, ఏడేళ్ల కిందటే మేము 100 కోట్ల క్లబ్ చర్చలు పక్కన పెట్టేశాం" అని ఆయన గత రికార్డులను గుర్తు చేస్తూ చెప్పారు. షోలు పెంచిన పది నిమిషాలకే టికెట్లు అయిపోతున్నప్పుడు, ఇక మనం సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటూ అంకెలు చూపించాల్సిన అవసరం లేదని అన్నారు. జనాల్లో కనిపిస్తున్న ఆ పాజిటివ్ వైబ్ ముందు ఈ కలెక్షన్ల పోస్టర్లు చాలా చిన్నవని ఆయన కుండబద్దలు కొట్టారు. శర్వానంద్ రాబోయే సినిమాలు కూడా చాలా డిఫరెంట్‌గా ఉండబోతున్నాయి. ప్రస్తుతం రేసింగ్ బ్యాక్ డ్రాప్‌లో 'బైకర్' అనే సినిమా సిద్ధమవుతోంది. ఇది శర్వా కెరీర్‌లో ఒక విభిన్నమైన ప్రయత్నం అని చెప్పవచ్చు. సంపత్ నంది దర్శకత్వంలో 'భోగి' అనే హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. అలాగే ప్రముఖ దర్శకుడు శ్రీనువైట్ల కాంబినేషన్‌లో కూడా ఒక సినిమా చర్చల దశలో ఉంది.

# శరవేగంగా మరొక్కసారి షూటింగ్



నరేష్ అగస్త్య, సంజనా సారథి హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న చిత్రం 'మరొక్కసారి'. ఈ మూవీకి నితిన్ లింగుట్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను సీకే ఫిల్మ్ మేకర్స్ బ్యానర్‌పై బి. చంద్రకాంత్ రెడ్డి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమా అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ టిబెట్ సరిహద్దు సమీపంలోని ప్రపంచంలోనే ఎత్తైన ప్రాంతంలో జరుగుతోంది. గురుడోంగ్మార్ సరస్సు వద్ద షూటింగ్ జరుపుకున్న తొలి భారతీయ సినిమాగా ఈ చిత్రం ఘనత సాధించింది. సముద్ర మట్టానికి సుమారు 5,430 మీటర్లు (17,800 అడుగులు) ఎత్తులో ఉన్న గురుడోంగ్మార్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో ఉన్న సరస్సులలో ఒకటి.

చాలా తక్కువ ఆక్సిజన్ స్థాయిలు, తీవ్రమైన చలి, పరిమిత షూటింగ్ సమయాల్లో అనుకోని వాతావరణ మార్పులు వంటి కఠిన పరిస్థితుల మధ్య షూటింగ్‌ను కంప్లీట్ చేసే సమయంలో నటీనటులు, సాంకేతిక బృందం ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నారు. ఈ మూవీని దక్షిణాది అన్ని భాషల్లోనూ రిలీజ్ చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు. ఈ చిత్రంలో బ్రహ్మాజీ, సుదర్శన్, వెంకట్, వెంకట్ కాకమాను, దివ్యవాణి కీలక పాత్రల్లో నటించారు.




# పవన్‌త్ సినిమా చేయాలని ఉంది: అనిల్ రావిపూడి



మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కిన 'మన శంకర వరప్రసాద్? గారు' ఘన విజయం సాధించిన తర్వాత దర్శకుడు అనిల్? రావిపూడి జోష్?లో ఉన్నారు. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుని ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ నేపథ్యంలో మీడియాతో ముచ్చటించిన అనిల్... ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ సినిమా కోసం చిరంజీవి చేసిన ఫొటో షూట్ చూసి తానే స్టన్ అయ్యానని అనిల్ చెప్పారు. ఆ లుక్ సినిమా మొత్తం కొనసాగాలని భావించానని, చిరంజీవి కూడా అదే విధంగా సహకరించారని తెలిపారు. చిరంజీవిని ఈ లుక్‌లో చూసి ప్రేక్షకులు ఫిదా అయ్యారని అన్నారు. పవన్ కల్యాణ్‌తో సినిమా చేయడంపై ఆయన స్పందిస్తూ... ఇప్పటి వరకు తాను పవన్ కల్యాణ్‌ను కలవలేదని చెప్పారు. డిప్యూటీ సీఎంగా ఆయన ఎంతో బిజీగా ఉన్నారని... ఆయనకు ఎన్నో పనులు ఉంటాయని అన్నారు. ప్రస్తుతం ఆయన రెగ్యులర్‌గా సినిమాలు చేయడం లేదని చెప్పారు. ఆయనతో సినిమా చేయాలనే ఉత్సాహం తనకు ఉందని... ఒకవేళ తమ కాంబినేషన్ కుదిరితే సంతోషమేనని చెప్పారు. రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూద్దామని అన్నారు. తన తర్వాతి సినిమా కూడా 200 శాతం ఎంటర్‌టైనర్ అని అనిల్ స్పష్టం చేశారు. తాను ప్రయోగాలకంటే ప్రేక్షకులు కోరుకునే వినోదానికి, కొత్త కథలకే ప్రాధాన్యం ఇస్తానన్నారు. జూన్--జులైలో కొత్త సినిమా సెట్స్‌పైకి వెళుతుందని చెప్పారు. వచ్చే సంక్రాంతికి మరో సినిమా కూడా ప్లాన్‌లో ఉందని, ఆ తర్వాత పూర్తిగా భిన్నమైన జానర్‌లో సినిమా చేస్తానని వెల్లడించారు.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**